ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 22, జులై 2023 16 పేజీలు



## గోదావరి వరదలను సమర్థవంతంగా ఎదుర్కోవాలి

-జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



16వ పేజీలో...





# శాంతించిన.. గోదావరి

వివరాలు 2లో..

### ముప్పు తప్పలేదు.. అప్రమత్తంగా ఉండండి : ముఖ్యమంత్రి

- ప్రమాద స్థాయిలో గోదావరి బేసిన్‌లోని ప్రాజెక్టులు
- వరద పరిస్థితిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆరా ..
- వరద బాధిత ప్రజలకు పోలీసులు అత్యవసర సేవలందించాలంటున్న డీజీపీ
- సమర్థవంతంగా వరద విపత్తును ఎదుర్కొంటామంటున్న మంత్రి పువ్వాడ
- క్షేత్రస్థాయిలో పోలీసులను అప్రమత్తం చేసి పర్యవేక్షిస్తున్న ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి
- ప్రతి క్షణం .. ప్రతి నిమిషం అదికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్న జిల్లా కలెక్టర్
- క్షేత్రస్థాయిలో అనుభవం కలిగిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బృందం



**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద గోదావరి నది శుక్రవారం రాత్రి 7 గంటలకు 41.7 అడుగుల ఎత్తులో 8.89,811 క్యూసెక్కుల నీటి ప్రవాహంతో నిలకడగా ప్రవహిస్తుంది. అయితే గురువారం రాత్రి 10 గంటలకు 44.3 అడుగుల ఎత్తులో ఉగ్రరూపం దాల్చి మొదటి ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహించిన గోదావరి క్రమక్రమంగా నెమ్మదిగా తగ్గుముఖం పట్టింది. దీంతో అధికారులు, గోదావరి ముంపు ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.



### లోతట్టు ప్రాంతాల ప్రజలకు పోలీసులు

## అందుబాటులో ఉండాలి

**- ఐజీపి చంద్రశేఖర్‌రెడ్డి**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

గోదావరి వరద ముంపు ప్రాంతాల ప్రజలకు పోలీసులకు నిరంతరం అందుబాటులో ఉండాలని మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి పోలీస్ అధికారులకు సూచించారు. శుక్రవారం భద్రాచలం ఏఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు గోదావరి నది వరదముంపు ప్రాంతాల్లో పని చేసే పోలీసు అధికారులతో సమావేశమయ్యారు. ముందుగా భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతిని పరిశీలించారు. తర్వాత భద్రాచలం ఏఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ ముంపు ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని అధికారులకు సూంచారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ప్రజలకు అండగా ఉండాలని తెలియజేశారు. ప్రజలు కూడా అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి ఐపిఎస్, అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ సాయి మనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్‌బాబు, భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్ ఐపిఎస్, పాల్వంచ డిఎస్పి వెంకటేష్, మణుగూరు డిఎస్పీ రాఘవేంద్రరావు, పాల్వంచ సిఐ వినయ్‌కుమార్, భద్రాచలం సిఐ నాగరాజు రెడ్డి, ఎస్బి ఇన్‌స్పెక్టర్ నాగరాజు, రాజు వర్మ పాల్గొన్నారు.



## గిరిజనుల అభివృద్ధి కోసం యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి


-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

9లో...

## అమరుల సంస్మరణ వారాన్ని గ్రామగ్రామాన జరపండి

-సీపీఐ(మావోయిస్టు) మణుగూరు - పాల్వంచ ఏరియా కమిటీ కార్యదర్శి సూర్య

8లో...



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
మణుగూరు-పాల్వంచ ఏరియా కమిటీ
పత్రికా ప్రకటన

## తెలంగాణా ఆయిల్‌ఫెడ్.. టర్నోవర్ రూ.500కోట్లు


గంటకు 400 టన్నుల క్రషింగ్ కోసం అధునాతన మిల్లులు

సాలీనా 2.64లక్షల ఎంటి ముడి పామాయిల్ ప్రాసెసింగ్

రికార్డు స్థాయిలో విజయ ఆయిల్స్ అమ్మకాలు

ప్రభాతవార్తతో చైర్మెన్ కంచర్ల

16లో








(మొదటి పేజీ తరువాయి..)

అయితే గోదావరి బేసిన్‌లోని కడెం, ఎల్లంపల్లి, శ్రీరాంసాగర్,లక్ష్మీబ్యారేజ్ ఉపనదులైన తాలిపేరు, కిన్నెరసాని వంటి ప్రాజెక్టులు సామర్థ్యానికి మించి నిండుకుండలా ప్రవహిస్తున్నాయి. సుమారు ప్రతి ప్రాజెక్టుకు ఎగువ భాగం నుండి భారీ వర్షాల కారణంగా అంచనాలకు మించి వరద నీరు చేరడంతో ప్రాజెక్టుల గేట్లు తెరిచి గోదావరి దిగువ భాగానికి లక్షలాది క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ముప్పు తప్పలేదని అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, డీజీపీ అంజన్‌కుమార్ యాదవ్‌లు భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధికారులను అప్రమత్తం చేస్తూ సమీక్షలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను భద్రాచలంలో బస చేసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ అధికారులను అప్రమత్తం చేయాలని, ఎటువంటి ప్రాణనష్టం కానీ, ఆస్తి నష్టం కానీ జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.శాంతకుమారి జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆలాతో సమీక్ష నిర్వహించి గోదావరి వరద ప్రభావిత ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గోదావరి తగ్గుముఖం పట్టిన ప్రదేశాలలో అంటురోగాలు ప్రబలే అవకాశం ఉందని, త్వరిత గతిన శానిటేషన్ పనులను నిర్వహించాలని, పునరావాస కేంద్రాలలో భోజనం, వసతి, వైద్య సౌకర్యాలు, మంచినీటి వసతి కల్పించాలని ఆదేశించారు. అదే విధంగా రాష్ట్ర డీజీపీ అంజన్‌కుమార్‌యాదవ్ భద్రాచలంలో వరద ముంపు ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టిన ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ అంజన్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ .. పోలీసు శాఖ నుండి ప్రజలు తగు సహాయ సహకారాల కొరకు ఎదురుచూస్తున్నారని ఈ పరిస్థితుల్లో నాయకత్వ ప్రతిభను చూపించి ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా గోదావరి వరదల గురించి అడిగి తెలుసుకున్నారు.

**-సమర్ధవంతంగా వరద విపత్తును ఎదుర్కొంటామంటున్న మంత్రి పువ్వాడ**

# శాంతించిన గోదావరి

గోదావరి వరదల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుక్రవారం భద్రాచలం బ్రిడ్జి వద్ద వరద ఉదృతి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోదావరి వరద ముంపు ప్రాంతాల బాధితులను తక్షణమే గుర్తించి ముందస్తుగా వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని చెప్పారు. వరద ఉదృతిని బట్టి లోతట్టు ప్రాంతాల ప్రజలు ముంపుకు గురికాకుండా పునరావాస కేంద్రాలకు వెళ్లాలని, అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలు వల్ల గోదావరి ఉదృతితో పాటు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని, ప్రజలు రాకపోకాలు చేయకుండా నియంత్రణ చేయాలని చెప్పారు. లోతట్టు రహదారుల వద్ద బ్యారికేడ్లు ఏర్పాటు చేసి, ప్రమాద హెచ్చరికలు బోర్డ్స్ చేయాలని చెప్పారు. రానున్న రెండు నెలల ఇదే పరిస్థితిని కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. గోదావరి ప్రవాహక ప్రాంతాల్లో ప్రజలు ఎవరు సంచరించకుండా చర్యలు చేపట్టాలని, అత్యవసరమైతేనే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటికి రావొద్దని ప్రజలకు తెలపాలని సూచించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో బయటకు రావడం ప్రమాదకరమని, ప్రజలు రాత్రి వేళల్లో బయటికి రాకుండా ఇళ్లలోనే ఉండాలని సూచించారు. అత్యవసర సేవలకు తప్పనిసరిగా ఎన్‌డిఆర్ఎఫ్ బృందాల సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. జిల్లాలోని పరిశ్రమల ఆధ్వర్యంలో ఉన్న రెస్క్యూ టీములను అందుబాటులో ఉంచాలని చెప్పారు. ప్రస్తుతానికి ఉదృతి తగ్గుముఖం పడుతున్నప్పటికి విశ్రాంతి తీసుకోవద్దని అధికారులు అన్ని సందర్భాల్లో సిద్ధంగా ఉండాలని చెప్పారు. ప్రస్తుతం అన్ని ప్రాజెక్ట్స్ నిండు కుండలా మారాయని, ఎక్కడ ఏ ప్రాజెక్ట్ నుండి నీరు విడుదల చేసిన అవి గోదావరిలోనే వచ్చి చేరుతాయని కాబట్టి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాణనష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు అధికారులు సమన్వయం చేసుకుంటూ ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సేవలు అందించడానికి హెలికాప్టర్ ద్వారా తరలించేందుకు మొత్తం మూడు హెలిప్యాడ్‌లు సిద్ధం చేయాలని, అందుకు తగు ఏర్పాట్లు చేయాలన్నారు. వరద ముంపు తగ్గి పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు ఇక్కడే బసచేస్తానని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తానని, అధికారులు ఎవరికి కేటాయించిన విధుల్లో వారు నిమగ్నమై ఉండాలని చెప్పారు అనంతరం కరకట్ట వద్ద నీటి ఉధృతిని పరిశీలించారు. ఆ సమీక్షా సమావేశంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ప్రభుత్వ విఫ్ మరియు పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు పాల్గొన్నారు.






**-క్షేత్రస్థాయిలో పోలీసులను అప్రమత్తం చేసి పర్యవేక్షిస్తున్న ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి**

గోదావరి వరద ముంపు ప్రాంతాల ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉండాలని మల్టీ జోన్ 1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి పోలీసులకు సూచించారు. భద్రాచలం వద్ద వరధ ఉధృతిని పరిశీలించడానికి వచ్చిన ఐజీ జిల్లా ఎస్పీతో కలిసి వరద ప్రభావిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అనంతరం గోదావరి వరదల్లో పనిచేసే పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఎటువంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. అదేవిధంగా ప్రజలకు కూడా అధికారుల సూచనలకు అనుగుణంగా నడుచుకోవాలని కోరారు.

**-ప్రతి క్షణం .. ప్రతి నిమిషం అదికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్న జిల్లా కలెక్టర్**

వరద క్రమేపీ తగ్గుముఖం పట్టిందని అధికారులు నిర్లక్ష్యంగా వహించకుండా ప్రతిక్షణం .. ప్రతి నిమిషం అప్రమత్తంగా ఉండాలని వరద ముంపు ప్రాంత అధికారులను ఆదేశించారు. వరద తగ్గుముఖం పట్టిన ప్రదేశాలలో అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యం, వైద్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని వరదల కారణంగా పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి బ్లీచింగ్, స్రేయింగ్ పనులను నిర్వహించాలని సూచించారు. దోమల నియంత్రణకు మురుగునీటి నిల్వ ఉండకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్‌బాల్స్, రసాయనాలు చల్లాలను సూచించారు. అంటువ్యాధులు ప్రబలిన ప్రాంతాలలో ప్రత్యేక వైద్యశిభిరాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా సురక్షిత మంచినీటి సరఫరాను చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. అత్యవసర సేవల కోసం ప్రజలు కంట్రోల్‌రూంలకు ఫోన్ చేయాలని సూచించారు. పునరావాస కేంద్రాలలో తలదాచుకుంటున్న ముంపు బాధితులకు నాణ్యమైన భోజనం, మంచినీరు, వైద్యం సౌకర్యాలు కల్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

**-క్షేత్రస్థాయిలో గత వరదలలో పనిచేసిన అనుభవం కలిగిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బృందం**

గత సంవత్సరం గోదావరి ఉప్పెనను దృష్టిలో పెట్టుకుని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు వరదల్లో పనిచేస్తున్న అపారమైన అనుభవం కలిగిన అధికారులను భద్రాచలం వరదల ప్రభావిత ప్రాంతంనకు చేరుకుని పనిచేయాలని ఆదేశించారు. ఆదేశానుసారం గత సంవత్సరం వరదల్లో సమర్ధవంతంగా పనిచేసిన భద్రాద్రికొత్తగూడెం జిల్లా మాజీ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఐటీడీఏ పీవో గౌతమ్‌పోట్రు, ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణఆదిత్య, ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ సాయిమనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్‌బాబు వంటి సీనియర్ ఉన్నతాధికారులు భద్రాచలం వరద ప్రభావిత ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ గత అనుభవాలతో వరదల విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి తగిన సూచనలు చేస్తున్నారు.



## ఓటర్ల జాబితా నమోదుపై బిఎల్‌ఓలకు శిక్షణ

*వేములపల్లి, జులై 21 ప్రభాతవార్త*


భారత రాజ్యాంగంలోని అధికరణ 324, 325, 326 ప్రకారం ఎన్నికల సంఘ నియమావళిని అనుసరించి 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని మిర్యాలగూడ ఆర్‌డిఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి చెన్నయ్య అన్నారు. శుక్రవారం వేములపల్లి ఎంపిడిఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మండల పరిధిలోని బూత్‌లెవల్ అధికారులకు, పర్యవేక్షకులకు ఓటరు నమోదు మార్పులు, చేర్పులు, బిఎల్ఓ యాప్ నిర్వహణ తదితర అంశాలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయకుండా ఉండటం అనేది రాజ్యాంగ విరు ద్ధమన్నారు. అందుకే స్పెషల్ సమ్మర్ రివిజన్ ఏర్పాటు చేసి బిఎల్‌ఓలకు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. ప్రతి బిఎల్‌ఓ తమ పరిధిలో ఉన్నటువంటి అన్ని విషయాలపై సమగ్రమైనటువంటి అవగాహన కలిగి ఉండి ఫామ్ 6,7,8లకు సంబంధించిన ఓటర్ల నమోదుపై అవగాహన ఏర్పరచుకొని క్షేత్రస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తప్పులులేని ఓటర్ల జాబితాను నమోదు చేయాలన్నారు.

ఈకార్యక్రమంలో మండల తహశీల్దార్ వెంకటేశం జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు గుడపాటి కోటయ్య, జనార్థన్, సైదిరెడ్డి, నాయబ్ తహశీల్దార్ నిర్మలాదేవి, ఎంఆర్‌ఓలు మహేందర్ రెడ్డి, ఫాతిమా, జైపాల్, లక్ష్మీలతోపాటు సూపర్‌వైజర్లు, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

# ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిలో అగ్ని ప్రమాదం

### - విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో జరిగిందన్న అనుమానం





ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిలో శుక్రవారం విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగింది. ల్యాబ్‌లో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో రెండు ఫ్రిజ్‌లు, టీబీ రోగులకు ఇచ్చే కిట్లు, పర్నీచర్, మందులు అగ్ని ప్రమాదానికి ఆహుతయ్యాయి. అగ్నిప్రమాదంలో ఆహుతైన వాటి విలువ సుమారు రూ.3 లక్షలు ఉంటుందని అంచనా. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి వైద్య విధాన పరిషత్‌లోకి మారిన తర్వాత పూర్తి స్థాయిలో మరమ్మతులు చేశారు. ఇందులో భాగంగానే విద్యుత్తు సౌకర్యం కూడా మెరుగు పరిచారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా విద్యుత్తు తీగల్లోకి నీరు వెళ్లి షార్ట్ సర్క్యూట్ అయిందని అనుమానిస్తున్నారు. వెంటనే వైద్య సిబ్బంది స్థానిక అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో వెంటనే ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అదుపు చేశారు. మరింత ఆస్తి నష్టం జరగకుండా కాపాడారు. పరికరాలు, మందులు తదితర వస్తువులు అగ్నికి ఆహుతి అయ్యాయే తప్ప ఎలాంటి ప్రాణ నష్టం జరగక పోవడంతో వైద్య సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ఎర్రుపాలెం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సిఫార్సుతో ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ చొరవతో తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ డెవెలప్‌మెంట్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు కృషితో మంజూరు అయిన 8 మంది లబ్ధిదారులకు సుమారు రూ.1.91లక్షల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మండల ఎంపీపీ దేవరకొండ శిరీష; మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, చేతులమీదుగా లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మొగిలి అప్పారావు, స్థానిక ఎంపీటీసీ షేక్ మస్తాన్ వలి (కత్తులు),పెద్దగోపవరం ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్‌బాబు, మీనవోలు సొసైటీ చైర్మన్ కడుముల మధుసూదన్‌రడెడ్డి, సర్పంచ్ ఎర్రమల భాస్కర్‌రెడ్డి, రేమిడిచర్ల సర్పంచ్ చెన్నంరాజు, పురుషోత్తం రాజు, తెల్లపాలెం సర్పంచ్ పెరుగు రామకృష్ణ, ఎర్రుపాలెం ఆలయ కమిటీ చైర్మన్ పాలశెట్టి తిరుపతిరావు, మండల కమిటీ సభ్యులు దేవరకొండ రవి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు అనపనూరి భాస్కరరావు, మహిళా మండలి అధ్యక్షురాలు పులి శిరీష, కార్యదర్శి తోమ్మంద్రు సరోజిని, ఎర్రుపాలెం టౌన్ కార్యదర్శి షేక్ హుస్సేన్, గుర్రాలు పుల్లారెడ్డి, మండల కమిటీ సభ్యులు గొల్లపూడి యాకోబు, తోటపల్లి బాలరాజు, పల్లెకంటి సుధీర్, డివిఆర్, పద్మ, మారెళ్ళ విఘ్నేశ్వరి, రామిరెడ్డి నాగమణి, మారెళ్ళ వర్మ, మారెళ్ళ మహేశ్వరి, అద్దంకి బాలరాజు, సీతామణి, ఎర్రంశెట్టి అనూష, ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటన బిజెపి ప్రభుత్వ వైఫల్యమే

గార్ల, జులై21 ప్రభాతవార్త:

మణిపూర్‌లో ఘటన జరిగి మూడు నెలలు కావస్తున్నా దోషులను శిక్షించకపోవడం బిజెపి ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని కాంగ్రెస్‌పార్టి నియోజకవర్గ నాయకురాలు, గుండెబోయిన నాగమణి అన్నారు. మణిపూర్ రాష్ట్రంలో కుకి గిరిజన మహిళను నగ్నంగా ఊరేగింపు సంఘటన జరిగి 3నెలలుగాఅల్లర్లు జరుగుతున్నా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ కనుసన్నల్లోనే జరిగిందని ఆరోపించారు. ఈఘటన యావత్ భారతదేశం సిగ్గుతో తలదించుకోవాలని, భారతమాత ఘోషిస్తుందని ఆమే ఆవేధన వ్యక్తం చేశారు. బిజెపి పార్టి మతాల, కులాల మద్య, ప్రాంతాల మద్య చిచ్చు పెడుతు రాజకీయపబ్బం గడుపుతుందని విమర్శించారు. బిజెపి పాలనలో మైనార్టి, ఎస్సి, ఎస్టి, బడుగు, బలహీన వర్గాల మహిళలకు కనీసరక్షణ లేకుండా పోయిందని దోషులు వెంటనే కటినంగా శిక్షించాలని ఆమే డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆదివాసీ మహిళలురోజ,అబ్బమ్మ,శారద,కళ్యాణి,పద్మ,కమలమ్మ, తదితరులున్నారు.

## ప్రభుత్వ వైద్యసేవలు సద్వినియోగం చేసుకోవాలి

గార్ల, జులై21 ప్రభాతవార్త:

వైద్యరంగంలో విప్లవాత్మకంగా మార్పులు తెస్తు ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధియే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుందని అందుకుగాను ప్రభుత్వ మెరుగైన వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సూపరిండెంట్ డాక్టర్ వెంకట్రాములు అన్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ క్యాంపు సందర్బంగా శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్‌ను ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని వైద్యలతో కలిసి ప్రారంభించారు. వైద్యులు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ప్రక్రీయను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకొని ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

## రోడ్ల అభివృద్ధికి నిధులివ్వండి

### కేంద్ర మంత్రిని కలిసిన ఎంపి రవి చంద్ర



సత్తుపల్లి, జూలై 21, ప్రబాతవార్త:

ఖమ్మం జిల్లాలో రోడ్లు విస్తరణ మరియు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి

నితిన్ ఘట్కరిని ఖమ్మం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శుక్రవారం పార్లమెంట్‌లో మంత్రి చాంబర్ లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విజ్ఞప్తి మేరకు నియోజకవర్గపరిధిలోని తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, మార్గాన్ని మరింత విస్తరిస్తూ అభివృద్ధి పరుస్తూ సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు. ఇట్టి అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను మంజూరు చేయాల్సిందిగా ఎంపి రవి చంద్ర మంత్రిని కోరారు. మంత్రి గట్కరి వెంటనే సానుకూలంగా స్పందిస్తూ అధికారులకు తగు ఆదేశాలిచ్చారు.




## అదృశ్యమైన వ్యక్తి ఆత్మహత్య

కల్లూరు, జులై 21, ప్రభాతవార్త



కల్లూరు మండల పరిధిలోని వెన్నవల్లి గ్రామానికి చెందిన పొన్నూరు నాగేశ్వరరావు (28) జులై 3వ తేది ఉదయం కల్లూరు వెళ్ళి వస్తానని చెప్పి వెళ్ళి తిరిగి రాకపోవడంతో బంధువుల వద్ద, తెలిసిన వారి ఇళ్ళ వద్ద వెతుకులాడినా ఆచూకీ లభించకపోవడంతో తండ్రి వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు కల్లూరు పోలీస్‌స్టేషన్‌లో అదృశ్యం కేసు నమోదైంది. అప్పటి నుంచి కల్లూరు పోలీస్ వారి ఆధ్వర్యంలో వెతుకులాట ప్రారంభించారు. శుక్రవారం ఉదయం సమీపంలో రైలు పట్టాలపై ఆత్మహత్య చేసుకున్న మృతదేహం లభించినట్లు రైల్వే పోలీస్‌లు వారి బంధువులకు సమాచారం అందజేశారు. ఆయన మృతదేహం విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో మార్చురీలో ఉన్నట్లు బంధువులు తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు.

## పొంగులేటిని సత్కరించిన ఆర్యవైశ్య ప్రముఖులు



కల్లూరు, జులై 21, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కో కమిటీ చైర్మన్‌గా నియమితులు కావడం పట్ల శుక్రవారం కల్లూరు ఆర్యవైశ్య ప్రముఖులు పొంగులేటిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయబాబు, సత్తుపల్లి అభ్యర్ధి కోడూరు సుధాకర్, చారుగుండ్ల అచ్యుతరావు, దోసపాడు కృష్ణార్జునరావు, రాయల నాగేశ్వరరావు, చారుగుండ్ల వెంకటేశ్వరరావు, దారా రమేష్, ఖమ్మం జిల్లా ఆర్య సంఘ కార్యదర్శి కాటేపల్లి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## వైఎస్ఆర్ విగ్రహాన్ని కూల్చడం విద్రోహక చర్య



కల్లూరు, జులై 21, ప్రభాతవార్త

కల్లూరు మేజర్ గ్రామపంచాయితీ పరిధిలోని ఖాన్‌ఖాన్‌పేటలో దివంగత డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని కూల్చడం విద్రోహక చర్య అని వైఎస్సార్ టిపి రాష్ట మహిళా అధ్యక్షురాలు గడిపల్లి కవిత తీవ్రంగా ఖండించారు. శుక్రవారం మాజీ సర్పంచ్ భరోత్ సుజాత నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్టంలో నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. అలాంటి మహనీయుడు విగ్రహాననఇన కూల్చటం దుర్గార్గమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నరసింహారెడ్డి, మండల అధ్యక్షులు కర్నాటి అప్పిరెడ్డి, శ్రీరామ వెంకటేశ్వర్లు, ఎస్టీ సెల్ అధ్యక్షులు ధరవత్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.






# మణిపూర్‌లో జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం

**-మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసిన వారిని శిక్షించాలి**

**-దేశ ప్రధాని మోడీ, మణిపూర్ రాష్ట్ర సీఎం దిష్టిబొమ్మలను దహనం చేసిన ఏఎస్పీ నాయకులు**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించి అతి కిరాతకంగా అత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ (ఏఎస్పీ) ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రధానమంత్రి నరేంద్రమోడీ, మణిపూర్ సీఎంల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ జాతీయ ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ మాట్లాడుతూ .. మణిపూర్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని దుండగుల చేతిలో



పెట్టిందని, అందుకు నిదర్శనమే మహిళలను నగ్నంగా నడిరోడ్డు మీద ఊరేగించి అతి కిరాతకంగా అత్యాచారం చేశారని, ఇందుకు మణిపూర్‌లో పరిస్థితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలే కారణమని విమర్శించారు. తక్షణమే ఈ ఘటనకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మణిపూర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఏఎస్పీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కుంజా రమాదేవి మాట్లాడుతూ .. రెండు మాసాలకు పైగా రాష్ట్రంలో హింస చోటు చేసుకుంటున్నా, మహిళలపై అనేక అఘాయిత్యాలు జరుగుతున్నా ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకోకపోవడం అత్యంత సిగ్గుచేటని, రాష్ట్రంలో శాంతి నెలకొల్పడానికి, మహిళలపై దాడులు జరగకుండా ముందుగా అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అనంతరం ఏఎస్పీ సమన్వయకర్త మడివి నెహ్రూ మాట్లాడుతూ .. ఈనాడు ప్రధాని స్పందిస్తూ ఈ ఘటన పట్ల ఆగ్రహంతో ఉన్నానని చెప్పారని, ఈ కోపాన్ని వ్యక్తం చేయడానికి 77 రోజులు పట్టిందా అని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో మణిపూర్ సంఘటనపై చర్చ జరపాలని డిమాండ్ చేశారు. మోడీ మౌనం, చేతకానితనం కారణంగానే మణిపూర్‌లో ఇలాంటి అరాచకాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు సోడె రాఘవయ్య, గుండు లక్ష్మయ్య, పాయం రాజేష్, కుంజా వినోద్, మినప నాగేశ్వరరావు, చెన్నారావు, రేసు వీరస్వామి, కుంజా రాదా, కాక రాధా, కుంజ మల్లేష్, సోయం రాధా, రమాదేవి, తెల్లం రామకృష్ణ, పూసం అర్జున్‌రావు, కంగాల రత్నకుమారి, మధ్యల రాముడు, గంపల భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు ఏఎస్పీ మద్దతు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ మద్దతు తెలిపింది. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శిభిరాన్ని భద్రాచలం డివిజన్ ఏఎస్పీ అధ్యక్షుడు సోందె మల్లుదొర శుక్రవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. విశ్వకోయ, గోండు భాషా సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గ్రామాలలో చెత్తా, చెదారం పేరుకుపోయి ఏజెన్సీ ప్రజలు అవస్థలు పడుతున్నారని అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుని సమ్మెను విరమింప చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కారం గోపాలరావు, కారం వెంకటేశ్వర్లు, రమేష్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


## జిల్లాలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

**-ఎన్నికల నిర్వహక కమిటీలో పొదెం వీరయ్య ఎంపిక పట్ల హర్షం**

**-జిల్లా సోషల్‌మీడియా అధ్యక్షుడు కనుబుద్ధి దేవా**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురడం ఖాయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్‌మీడియా అధ్యక్షుడు కనుబుద్ధి దేవా ఆశాభావం వ్యక్తం చేశారు. 2023 ఎన్నికల నిర్వహణ కమిటీలో ఏఐసీసీ నుండి భద్రాచలం శాసనసభ్యుడు, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు పొదెం వీరయ్య ఎంపిక అవ్వడం పట్ల ఆయన హర్షం ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లోవిజయం సాదించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్మి పార్టీ కోసం ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా పార్టీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆధ్వర్యంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 2023 ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుడిగాఎన్నికైన ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా విశ్వకోయ, గోండు భాషా దినోత్సవం

**-కొత్తపల్లి పంచాయతీలో ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలపై యువతకు అవగాహన**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



విశ్వకోయ, గోండు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ కన్వీనర్ రేసు ఆదినారాయణమూర్తి, యువజన నాయకుడు కల్లూరి కొర్రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోయభాషా యొక్క ప్రాముఖ్యత గురించి యువతకు తెలిపారు. మాతృభాష అయిన కోయభాషను మర్చిపోవడం వల్ల జరిగే అనార్థాల గురించి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ రామచంద్రయ్య ప్రజలకు వివరించారు. మాతృభాష అంతరించిపోతే ఆదివాసీ జాతి మనుగడకే ముప్పు ఏర్పడుతుందని, సంస్కృతి సాంప్రదాయాలు అంతరించిపోతాయని గోండ్వానా సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షుడు మొర్రం వీరభద్రం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ పాటలను ఆలపించి నృత్యాలను చేశారు. ఈ కార్యక్రమంలో తల్లూరి ప్రసాద్, కణితి ముత్తయ్య, కొర్సా వీరభద్రం, ఇర్పా ముద్దరాజు, కొర్సా సత్యనారాయణ, పలువురు గిరిజన సంఘం నాయకులు, ఆదివాసీలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆర్థిక క్రమశిక్షణ అలవర్చుకోవాలి

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత కల్పించే ఉద్దేశంతో భారతీయ రిజర్వ్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహిస్తున్న సీఎఫ్ఎల్ భద్రాచలం సెంటర్ ఆధ్వర్యంలో టీఎస్ఆర్‌జేసీ బూర్గంపహాడ్‌లో విద్యార్థులకు ఆర్థిక అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బ్యాంకులు అందిస్తున్న బ్యాంకులు అందిస్తున్న సౌకర్యాలు, పొదుపు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆర్థిక ప్రణాళిక ఎలా రూపొందించుకోవాలని, ఆన్లైన్ పేమెంట్స్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం జరిగింది. ఎక్కడైనా ఆన్లైన్ మోసం జరిగి సొమ్ము నష్టపోతే వెంటనే రిజర్వ్ బ్యాంక్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు అని వివరించారు. పేదల సంక్షేమం కోసం భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై పథకాల గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్స్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, సీఎఫ్ఎల్ కౌన్సిలర్ లక్ష్మయ్య, వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు పెంచాలి

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

గ్రామపంచాయతీ కార్మికులు జీతాలు పెంచాలని చేస్తున్న సమ్మె శుక్రవారంకి 16 రోజులు సమ్మె కొనసాగుతుంది. ఈ సందర్భంగా జిల్లా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు వారికి సంఘీభావం తెలుపుతూ కార్మికులు సమ్మె చేస్తుంటే ఒకెల్లి సారపాక పంచాయతీ ఈవో మహేష్ పోటీ కార్మికుల్ని తీసుకొచ్చి గ్రామపంచాఆయతీలో కూర్చోబెట్టి వారికి రూ.1000 చొప్పున చెల్లిస్తున్నారని, గ్రామపంచాయతీ నిధులు వృధాగా చేయడం జరుగుతుందని, ఈ సమ్మె రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను ఇచ్చినం చేయాలనే ఒక ఉద్దేశపూర్వంతో సారపాక పంచాయతీ ఈవో ఈ రకమైన ప్రయత్నం చేస్తున్నారని, అది కార్మికుల సమ్మెని ఇచ్చినం చేయాలని కుట్రతో అధికారులు



కార్మికుల పొట్ట కొట్టొద్దని అన్నారు. సమ్మెను ఇచ్చినం చేయాలని చూస్తే పెద్దఎత్తున ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. ఈవో మహేష్ కొందరిని అర్ధరాత్రి చెత్త కూడా వెతించడం జరిగిందని, రూ. 2వేలు చొప్పున ఇచ్చి ఆ రకంగా చేపిస్తున్నారని, ఆదేదో రోజువారీగా పనిచేసే వారికి రోజుకి రూ.1000 చొప్పున ఇచ్చి పనిచేపిస్తే బంగారం లాగా చేస్తారు కదా అది ఇవ్వడానికి ప్రభుత్వ అధికారులకు చేతులు రావని, కన్నవారికి ఆకులో పైయట బయట వాళ్లకి కంచంలో పెట్టినట్టుగా ప్రవర్తిస్తున్న ఈవో రోజు వారిగా పనిచేసే కార్మికులకు కనీస వేతనం రూ.600 కూడా ఇవ్వడానికి చేతులు రావు అని, అధికారులకు బయట వాళ్ళకు మాత్రం ఇస్తారని, ఆ రకంగా ఇచ్చి పనిచేపియడం దారుణం అని, అలాంటి మానుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. పంచాయతీ కార్మికుల వేతనం జీవో ప్రకారం రూ.19500 ఇవ్వాలని ఇన్సూరెన్స్ రూ.10లక్షలు ఇవ్వాలని, బీమా సౌకర్యం కల్పించాలని, ఈఎస్ఐ కార్డు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులకు భద్రత కల్పించాలని, వారికి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సూపర్వైజర్ యాకోబు, సురేష్, రాజు, మంచినీళ్ల యాకోబు, సతీష్, పాల్గొన్నారు.

# చనిపోయిందనున్న వృద్దురాలు రెండేళ్ళ తరువాత ప్రత్యక్షం




## -ఐపిఎస్ సమక్షంలో కుటుంబానికి అప్పగించిన ఆర్‌కె ఫౌండేషన్

*మధిర,జూలై21ప్రభాతవార్త*

మతిస్థిమితం లేక రెండేళ్ళక్రితం ఇంటినుండి వెళ్ళిపోయిన వృద్దురాలు చనిపోయిందనుకుని ఖర్మకాండలు చేసి మరిచిపోయిన కుటుంబానికి ఆమె తిరిగి కనిపించడంతో ఆనందాలకు అవధులు లేకుండా పోయిన సంఘటన ఇది. వివరాలలోకి వెళితే సరిహద్దు రాష్ట్రం ఎపిలోని ఎన్టీఆర్ జిల్లా పుల్లూరు మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన నాగేంద్రమ్మ(65)అనే వృద్దురాలు తన భర్త తిరుపతయ్య కుమారులతో పాటు ఆదే గ్రామంలో నివసించేవారు. మతిస్థిమితాన్ని కోల్పోయిన నాగేంద్రమ్మ రెండేళ్ల క్రితం ఇంటినుండి కనిపించకుండా పోయింది. కుటుంబసభ్యులు ఈమె ఆచూకీ కోసం ప్రచారమాధ్యమాలలో ప్రచురితం చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోవడం. ఈమె తప్పిపోయిన కొద్దిరోజులకే ఎవరో వృద్దురాలు అనుమానాస్పద స్థితిలో చనిపోయి మృతదేహం గుర్తుపట్టని స్థితిలో ఉండడంతో నాగేంద్రమ్మే చనిపోయిందని భావించిన కుటుంబసభ్యులు ఆమెకు కర్మకాండలను నిర్వహించారు. మతిస్థిమితం లేని స్థితిలో మధిర ప్రాంతానికి వచ్చిన ఈమె నిస్సహాయస్థితిలో ఇండ్లలోకి వెళ్ళి చికాకు చేస్తుండడం జరిగేదని, నాడు పోలీసుల సమాచారంతో ఆమెను చేరదీయడం జరిగిందని ఆర్‌కెఫౌండేషన్ బాద్యులు తెలిపారు. కాగా ఇటీవలి ఈమెకు చెందిన దూరపు బంధువులు సోషల్‌మీడియాలో నాగేంద్రమ్మను పోలిన ఫొటోలతో కూడిన చిత్రానలు వీక్షించడం జరిగిన క్రమంలో ఈమెను గుర్తించిన వారు కుటుంబసభ్యులకు సమాచారాన్ని చేరవేసి సదరు పోస్టింగ్‌కు చెందిన వివరాలను పరిశీలించి మధిరలోని ఆర్‌కెఫౌండేషన్ వద్ద ఉన్నట్లు తెలుసుకుని శుక్రవారం మధిరకు చేరుకున్నారు. స్వయంగా వృద్దురాలిని చూసిన కొడుకు రామకష్ణ కన్నీటిపర్యంతమై తల్లిని ఆలింగనం చేసుకున్నాడు. ఈవివరాలతో స్థానిక పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించి తమ తల్లిని అప్పగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన ఎస్‌హెచ్‌వో అవినాష్‌కుమార్ ఫౌండేషన్ బాద్యులు రామకృష్ణ,జ్యోతిలను సంప్రదించి నాగేంద్రమ్మను ఆయన సమక్ష్యంలో అప్పగించారు. ఫౌండేషన్ బాద్యులను జిలుగుమాడు గ్రామస్తులను ట్రైనీ ఐపిఎస్ అభినందించారు.




## డెంగ్యూ'సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### -డ్రైడే'ఫ్రైడే'లో అవగాహన కల్పించిన వైద్యశాఖ



*మధిర,జూలై21ప్రభాతవార్త*

వర్షాకాలం నేపధ్యంలో కురుస్తున్న వర్షాల ప్రభావంతో సీజనల్ వ్యాధులు ప్రత్యేకించి డెంగ్యూప్రభలే అవకాశం ఎక్కువగా ఉన్నదని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యఆరోగ్యశాఖ కోరింది. డ్రైడేఫ్రైడే' కార్యక్రమంలో బాగంగా శుక్రవారం మధిర మండల పరిధిలోని మాటూరుపేట,దెందుకూరు పిహెచ్‌సిల పరిధిలోని గ్రామాలలో స్థానిక ఎఎన్‌ఎంలు,ఆశకార్యకర్తలు, కొన్ని ప్రాంతాల్లో ఇతర సిబ్బంది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇంటి వాతావరణంను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు మూడురోజులకు మించి నిలువ ఉంచుకోకుండా చూసుకోవాలని, దోమలు పెరిగే ప్రాంతాలు, పాతటైర్లు,గోలాలు,ఇతర ప్రాంతాలపై దృష్టిసారించి శుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటిపరిసరాల్లో అపరిశుభ్రతకు తావులేకుండా చూసుకోవాలని కోరారు. దోమలు, వ్యాధులకారకాలుగా మారి జ్వరాలు ప్రభలే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, జ్వరాలు ఇతర అనారోగ్యపరిస్థితులను గుర్తిస్తే తక్షణమే స్థానికంగా ఉన్న వైద్యఆరోగ్యశాఖ సిబ్బందిని కాని, పిహెచ్‌సిని కాని సంప్రదించి వైద్యసేవలను పొందాలని వైధ్యాధికారులు డా.వెంకటేష్,పృధ్వి కోరారు.

## రెండుగదుల ఇంటికి రూ.50వేల కరెంట్‌బిల్లు

### -'షార్ట్‌ఫాల్' రీడింగ్‌తోనే అంటున్న విద్యుత్‌శాఖ

*మధిర,జూలై21ప్రభాతవార్త*



గృహవినియోగదారుడు తన స్వీయ ఆలోచనతో చేసిన తప్పిదానికి వేలల్లో బిల్లును కట్టాల్సిన పరిస్థితి నెలకొంది. మండల పరిధిలోని జాలిముడి గ్రామానికి చెందిన అయిలూరిలక్ష్మారెడ్డి అనే సన్నకారురైతు తన గృహావసరాలకు గాను వినియోగిస్తున్న విద్యుత్‌కు సంబందించి కొన్నేళ్ళుగా నెలవారి బిల్లులను చెల్లిస్తూ వస్తున్నాడు. అయితే ఇటీవలి విద్యుత్‌శాఖ చేపట్టిన ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ పరిశీలనలలో బాగంగా ఇతని ఇంటికి వచ్చిన ఇఆర్‌సి అధికారులు మీటర్ రీడింగ్‌ను ప్రస్తుతం ఉన్న ప్రత్యేక రీడింగ్‌యంత్రాల సహాయంలో తీసిన క్రమంలో వినియోగించిన విద్యుత్‌యూనిట్లు వందల్లో కట్టకుండా మిగిలిపోవడం గుర్తించారు. దీనిని విద్యుత్‌శాఖ పరిబాషలో 'షార్ట్‌ఫాల్' రీడింగ్‌గా పరిగణిస్తారు. ఇది ఎలా సాధ్యమవుతుందంటే వినియోగదారుడు గతంలో రీడింగ్‌లను తీసేందుకు వచ్చే సిబ్బందిని మ్యానేజ్‌చేసి నెలవారి అసలు రీడింగ్‌కంటే తక్కువటారీఫ్‌ను అమలుచేసుకునే విధంగా తక్కువగా నమోదుచేయిండం జరుగుతూ వచ్చేదని, ఇలా పెండింగ్‌లో ఉన్న రీడింగ్‌యూనిట్లను పరిగణలోకి తీసుకున్న తరువాత వచ్చిన బిల్లును అన్ని కోణాల్లో పరిశీలించి సవరించిన తరువాత రూ.50556లబిల్లును చెల్లించాల్సిందిగా వినియోగదారునికి చెప్పడం జరిగిందని ఎఇ నాగేశ్వరరావు తెలిపారు.

## ఏడాదిదాటినా 'ఆసరా' జాడేది

### -అర్హులను గుర్తించినా అమలు మృగ్యం

*-జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు మల్లాది హనుమంతరావు*

*మధిర,జూలై21ప్రభాతవార్త*

రాష్ట్రప్రభుత్వం కొత్త ఆసరా ఫించన్లను అందించేందుకు హడావుడిగా చేసిన ఆర్భాటాలకు ఏడాది దాటినా మోక్షం కలుగలేదని తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటరీపార్టీ ఉపాధ్యక్షుడు మల్లాదిహనుమంతరావు విమర్శించారు. శుక్రవారం మధిరలో ఆయన మాట్లాడుతూ మధిర మండల పరిధిలో 22 గ్రామాలలో 275మంది వివిధ విబాగాల కింద పింఛన్‌ను పొందేందుకు దరకాస్తులు చేసుకున్న లబ్దిదారుల నుండి అధికారులు క్షేత్రస్థాయి విచారణచేసిన నివేదిక తయారుచేయడం జరిగిందన్నారు. ఈప్రక్రియ పూర్తయి ఏడాది కాలం జరిగినా ఇంతవరకు వారికి పింఛన్లను మంజూరుచేసే పరిస్థితి లేకపోవడం పట్ల ప్రభుత్వ తీరును తీవ్రంగా ఆక్షేపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా జిల్లాలో, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న అర్హులైన ఆసరా లబ్దిదారులకు ఫింఛన్లు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్‌చేసారు.

## ఘనంగా మల్లికార్జున్‌ఖార్గే జన్మదిన వేడుకలు



*ఎర్రుపాలెం, ప్రభాతవార్త :*

ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్‌ఖర్గే 81వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఏడుగురు లబ్ధిదారులకు స్థానిక శాసనసభ్యులు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన రూ.1,18,500ల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శీలం ప్రతాప్‌రెడ్డి, భద్రాచలం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, పీఏసీఎస్ ఉపాధ్యక్షులు కడియం శ్రీనివాసరావు, షేక్ జానిభాషా, నాయకులు మల్లెల లక్ష్మణరావు, కంచ్ల వెంకట నరసయ్య, యన్నం పిచ్చిరెడ్డి, దేవరకొండ రాజీవ్‌గాంధీ, శీలం వెంకటరామిరెడ్డి, శీలం ఉమా మహేశ్వరి, దేవరకొండ శ్రీను, దేవరకొండ చిన్న వెంకటేశ్వర్లు, గుడేటి బాబు, బుర్ర వెంకటనారాయణ, నంద్రు జనార్ధన్, రావూరి నాగబాబు, సామల నర్సిరెడ్డి, దేవరకొండ అనిల్‌కుమార్, ప్రత్తిపాటి ప్రవూల్‌కుమార్, షేక్‌ఖాజా బాబు, గూడేటి సతీష్, నల్లమోతూ ప్రభాకర్, వై.శ్రీను, జీ.వెంకటేశ్వర్లు, యం.జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలి: ఐద్వా

*బోనకల్ ప్రభాతవార్త:*

మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లను, హింసను అదుపు చేసి శాంతిని నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు ఐద్వా ఆధ్వర్యంలో శుక్రవారం రావినూతలలో నిరసన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా మండల ఉపాధ్యక్షురాలు గుగులోతు శారద మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అల్లర్లను నిలుపుదల చేసి ప్రజలకు, ఆస్తులకు రక్షణ కల్పించాలని, మహిళలపై అకృత్యాలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, హింసను ఆపడం కోసం అఖిల పక్షంతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. మహిళలను నగ్నంగా ఊరేగించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఆ సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. గత రెండు నెలల నుండి మణిపూర్‌లో హింస చెలరేగుతున్నా శాంతి భద్రతలు కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహించిందని, నిమ్మకు నీరెత్తినట్లు ఉందని ఆమె ఆరోపించారు. అన్నదమ్ముల వలె కలిసి ఉన్న తెగల మధ్య వైషమ్యాలు పెంచడం సరికాదని ఆమె హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు ధరావతు సునీత, ధరావత్ అచ్చమ్మ, ధరావత్ బుజ్జి, గుగులోతు లక్ష్మి, బానోతు మంగ, బానోతు సరోజ, గుగులోతు భారతి, బానోతు ఆదెమ్మ, గిరిజన సంఘం నాయకులు బానోతు నాగేశ్వరరావు, బానోత్ రావుజ తదితరులు పాల్గొన్నారు.

## రూ.6.73లక్షల సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణి



*మధిర,జూలై21ప్రభాతవార్త*

మధిర మండలం, పట్టణ పరిధిలోని వివిధ వ్యాధులతో చికిత్సలు పొంది ప్రభుత్వం ద్వారా ఆర్ధికసహాయాన్ని కోరిన లబ్దిదారులకు శుక్రవారం జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ జరిగింది. బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 22మంది లబ్దిదారులకు రూ.6.73లక్షల చెక్కులను ఆయన అందచేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద మద్యతరగతి వర్గాలకు చెందిన వారికి ప్రభుత్వం వైద్యచికిత్సలను ఉచితంగా అందించడంతో పాటు మెరుగైన వైద్యసేవలను ప్రయివేటు వైద్యశాలల్లో పొందిన క్రమంలో వారికి ఆర్ధికంగా చేయూతను అందించేందుకు గాను రాష్ట్రప్రభుత్వం ద్వారా సిఎం సహాయనిధినుండి తోడ్పాటునందించడం జరుగుతుందన్నారు. మధిర నియోజకవర్గంలో ఇప్పటివరకు వేలమందికి కోట్లరూపాయాలను ప్రభుత్వం లబ్దిదారులకు అందించడం జరింగన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సేవలు, అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని, ఈకార్యక్రమంలో డిసిసిబి వైస్‌ఛైర్మన్ దొండపాటి వెంకటశ్వరరావు, మండల బాద్యులు రావూరిశ్రీనివాసరావు, అరిగెశ్రీనివాసరావు, కనుమూరి వెంకటేశ్వర్లు,బొగ్గులభాస్కర్‌రెడ్డి,గుర్రంరామారావు,చిత్తారునాగేశ్వరరావు, శీలంవెంకటరెడ్డి, వైవిఅప్పారావులతో పాటు పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,లబ్దిదారులు పాల్గొన్నారు.




## గ్రామపంచాయతీ కార్మికులకు అన్నదానం

-యలమంచి సీతారామయ్య ట్రస్ట్ ద్వారా

కార్మికులకు భోజనాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు యలమంచి సీతారామయ్య చారిటబుల్ ట్రస్ట్, సీపీయం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదానం చేశారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని యలమంచి సీతారామయ్య చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సీపీయం పార్టీ నాయకులు శుక్రవారం సందర్శించి కార్మికులకు భోజనాలను పెట్టారు. చాలిచాలని వేతనాలతో అర్ధాకలితో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గ్రామాలలో చెత్తాచెదారం పేరుకుపోయి అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున సమ్మెను విరమింపజేసేలా ప్రభుత్వం వారి సమస్యలను తక్షణమే పరిష్కరించి కార్మికులు విధుల్లో చేరేలా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య, యలమంచిశ్రీనుబాబు, యలమంచి వంశీకృష్ణ, బొల్లి సత్యనారాయణ, మర్మం చంద్రయ్య, బైరెడ్డి సతీష్, చుక్కా గణేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మూడు గేదెల అదృశంపై పోలీస్ స్టేషన్‌పై ఫిర్యాదు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని తూరుబాక గ్రామానికి చెందిన పందుల నర్సింహారావు అనే రైతుకు చెందిన రెండు గేదెలు, ఒక దున్నపోతు అదృశం అయ్యాయని శుక్రవారం దుమ్ముగూడెం పోలీస్ స్టేసన్ ఫిర్యాదు చేశాడు. మే నెలలో తిరుపతి వెళ్తూ తమ బంధువులకు గేదెలను అప్పగించి వెళ్లగా గేదెలు మేతకు వెళ్లి తిరిగి రాలేదని, వాటిని విలువ రూ.1,20,000 ఉంటుందని, గుర్తు తెలియని దొంగలు దొంగలించి ఉంటారని రైతు నరసింహారావు ఫిర్యాదు చేయగా ఎస్ఐ నర్సిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బీసీ బందు ఏర్పాటు ప్రతీ బీసీ హక్కు

-జిల్లా బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళి రామారావు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బీసీలకు రూ.లక్ష ఆర్థిక సాయం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని, చాలా బీసీ కులాలను ఆ జాబితాలో కలపకుండా ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందని, అలాగే దళిత బంధు ఏర్పాటు చేసినట్లుగా బీసీ బంధు ఏర్పాటు చేసి అర్హులైన ప్రతీ బీసీకి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని, అలాగే ఎన్నికల సమయం దగ్గరలోనే ఉన్నందున ఎలక్షన్ కోడ్ వచ్చేలోపే స్థానిక ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకెళ్లి త్వరగా ఈ కార్యక్రమాన్ని అమలు పరిచేలా చర్యలు తీసుకోవాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా బీసీలు ఏకమై ప్రభుత్వంపై పోరాటం చేయడానికైనా సిద్ధమేనని జిల్లా అధ్యక్షులు రామారావు తెలిపారు. మండల అధ్యక్షులు దాసరి సాంబా, బీసీ సంగం నాయకులు శ్రీనివాస్ గౌడ్, బీసీ సంగం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# గృహలక్ష్మీ పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేయాలి

-దుమ్ముగూడెం తహసిల్దార్

కార్యాలయం ముందు ధర్నా

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని అర్హులైన పేదలందరికి గృహలక్ష్మీ పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేయాలని టీఏజీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి (సీపీయం అనుబంధం) కారం పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయం ముందు టీఏజీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కారం పుల్లయ్య మాట్లాడుతూ .. ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మి పథకం ద్వారా పేదల ఇండ్ల నిర్మాణానికి మూడు లక్షలు కేటాయిస్తామని ప్రకటించి నెల రోజులు కావస్తున్నా ఇంతవరకు గృహలక్ష్మి పథకానికి సంబంధించిన ఆదేశాలను ఇవ్వలేదని, ఎంతో మంది నిరుపేదలు ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పోడు పట్టాలు రాని రైతులకు రెండో విడతలో పట్టాలు పంపిణీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు యలమంచి వంశీకృష్ణ, వ్యకాస మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య, అధ్యక్షుడు బొల్లి సత్యనారాయణ, కారం నాగలక్ష్మి, కారం ధర్మయ్య, వెంకటేష్, సావిత్రి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు చర్యలు అంటే ప్రచారం కాదు నిధులు కేటాయించాలి

-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా విన్నపం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



ముందస్తు చర్యలు చేపట్టడం అంటే ప్రచారం కాదని నిధులు కేటాయింపు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భద్రాచలం పట్టణంలోని ముంపు ప్రాంత కాలనీలను, పునరావాస కేంద్రాలను సిపిఎం బృందం సందర్శించింది. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సమీక్షలు నిర్వహించడం, పునరావాస కేంద్రాలకు ఫ్లెక్సీలు కట్టడం, ప్రచారం చేయడం, ముందస్తు చర్యలు కాదని తక్షణమే ఆయా శాఖలకు నిధులు కేటాయింపు చేయాలని డిమాండ్ చేశారు. నిధులు రాబట్టేందుకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ బాధ్యత తీసుకోవాలని అన్నారు. భద్రాచలం పట్టణానికి గోదావరి వరద ముంపు పొంచి ఉన్నదని జిల్లా మంత్రి బాధ్యత తీసుకొని పట్టణ రక్షణకు కావాల్సిన నిధులు రాబట్టేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గద్దం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, బండారు శరత్‌బాబు, పి.సంతోష్‌కుమార్, స్థానిక నాయకులు ధనకొండ రాఘవయ్య, శ్రీనివాస్, డి.సతీష్, యూన్సీ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 21 ప్రభాతవార్త :



ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల అధికారులు గ్రామాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డివిజన్‌కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మండలంలోని ఇరిగేషన్, పంచాయ తీరాజ్, ఎంపీడీవో, మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యుఎస్, పోలీస్‌శాఖల అధికారులతో తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ సమావేశం నిర్వహించారు. శుక్రవారం జరిగిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల గ్రామాల్లోని చెరువులు మత్తల్లు పోయడంతో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉంటు సహాయక చర్యలు అందించాలని సూచనలు చేశారు. అదేవిధంగా గ్రామాల్లో పాత టైర్లలో గుంతలలో నీళ్లు నిల్వ ఉండకుండా చూడాలని అందులో దోమలు పెరిగిపోయి ప్రజలు రోగాలబారిన పడే ప్రమాదం ఉందన్నారు. కావున గ్రామపంచాయతీ కార్యదర్శులుగ్రామాన్ని శుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చెట్లుపెరిగి విద్యుత్ తగలకు తగలకుండా చూడాలని పెరిగిన కొమ్మలను తొలగించాలని, కరెంటు తీగలు వేలాడకుండా పాత ఇనుప స్తంభాలు తొలగించి వాటి స్థానంలో సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామాల్లో ఎక్కడైన పాత ఇల్లుకూలిపోతే వాటి ఫోటోలు తీసి సమాచారం అందించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించి వ్యాధి నివారణకు సంబంధించిన మాత్రలను గ్రామ ప్రజలకు అందించాలని వైద్య సిబ్బందికి తెలిపారు. సమావేశంలో డీటీ విజయకుమార్, ఆర్ఐ అర్జున్, రవీందర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మీ పథకం ఒకవరం

- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

రఘునాథపల్లి, జూలై 21 ప్రభాతవార్త :



పేదింటి ఆడబిడ్డలకు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ ఒక వరమని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్దగల రైతువేదికలో తహసీల్దార్ అన్వర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజయ్య హాజరై కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ సంబంధించిన రూ.52.31లక్షల విలువైన చెక్కులను 52మంది లబ్ధిదారులకు అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు ఆడపిల్లల తల్లిదండ్రులు వారి పెళ్లికోసం అప్పులు చేసి వడ్డీలు కట్టలేక చేసిన అప్పు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు ఉన్నాయన్నారు. కానీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. అనంతరం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలగూడెం, మరిగడి గ్రామాలను కలుపుతూ వేసిన రహదారి, మేకలగట్టు గిద్దబండ తండా గ్రామాల మధ్యగల రోడ్డు కొట్టుకపోవడంతో ఎమ్మెల్యే రాజయ్య అక్కడికి వెళ్లి పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన రోడ్డునిర్మాణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గంగామణి, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోకల శివ కుమార్, నియోజకవర్గ ఇన్‌చార్జి వై.కుమార్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్, మహిళా అధ్యక్షురాలు తిప్పారపు మమత, మండల కోఆర్డినేటర్‌లు నామాల బుచ్చయ్య, తిప్పారపు రమ్య, ఆర్ఐలు బలరాం, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## మసీద్‌లో శ్రమదానం

కొత్తగూడెం ప్రభాతవార్త:



రుద్రంపూర్ మసీద్ ఎ క్యాబా మసీదులో శ్రమదానం చేసి పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..శ్రమదానంతో కొన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని అన్నారు. మసీదులో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి దోమలకు, విషసర్పాలకు ఆవాసాలుగా ఉండటంతో వాటిని తొలగించడం జరిగిందని వారు అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్య వంతులుగా ఉండొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుమ్మడి సాగర్, టీబీజీకేఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ మహ్మద్ రజాక్, అబ్దుల్ బాసీద్, మౌలాన రహిమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## మసివాగును సందర్శించిన ఎమ్మెల్యే

ఇల్లందు రూరల్ ప్రభాతవార్త :



మండల పరిధిలో మామిడి గుండాల గ్రామపంచాయతీలో మొండితోగు గ్రామంలో మసివాగును స్థానిక ఎమ్మెల్యే హరిప్రియా శుక్రవారం సందర్శించారు.ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో పోలాలకు వెళ్లడానికి, పసువుల మేతకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు ఎమ్మెల్యేకు వివరించారు. వెంటనే మసివాగుపై బ్రిడ్జి నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంజ కృష్ణ ప్రభాకర్, భాస్కర్, టీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రీసంపూర్ణ కృష్ణ యజుర్వేద పారాయణం

జనగామ కల్చరల్, జూలై 21 ప్రభాతవార్త :

జనగామ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి నగరేశ్వర శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో అధిక శ్రావణ పురుషోత్తమ మాస సందర్భంగా శ్రీ సంపూర్ణ కృష్ణ యజుర్వేద పారాయణము గత రెండురోజుల నుంచి వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయం ప్రధాన అర్చకులు యల్లంభట్ల ప్రసాద్‌శర్మ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారంతో వేదపారాయణం పూర్తవుతుందని, ఆదివారం ఉదయం కలశస్థాపన, రుద్ర చండీ హోమములు, మధ్యాహ్నం మహాపూర్ణాహుతి అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని, భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. వేదపారాయణంలో యల్లంబట్ల రాఘవశర్మ, రేవూరి సాయి విశ్వేశ్వరశర్మ, వెల్దిరాకేష్‌శర్మ, కొడకండ్ల రోహిత్‌శర్మతోపాటు పూజారులు అవ్వారు ప్రసాద్, త్రిపురనేని ఈశ్వర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి సేవాసమితి చారిటబుల్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో మహిళల నగ్న ఊరేగింపు బాధ్యత మోడీసర్కార్ దుర్మార్గ చర్య

జనగామ, జూలై 21 ప్రభాతవార్త :

మణిపూర్ రాష్ట్రంలో జాతుల మధ్య ఘర్షణను నిలువరించడంలో విఫలమైన ప్రధానమంత్రి మోడీ ప్రభుత్వంకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేయడం జరిగింది. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం మాట్లాడుతూ మూడునెలల నుంచి మణిపూర్ రాష్ట్రంలో మైతి, కూకి జాతుల మధ్యలో ఘర్షణ జరుగుతున్నదని, ఆ ఘర్షణలను నిలువరించడంలో మణిపూర్ రాష్ట్రంలో అధికారంలో బీజేపీ ప్రభుత్వం అదేవిధంగా కేంద్రంలో ఉన్న బిజేపీ ప్రభుత్వం విఫలమైందని, ఆ ఘర్షణలను రాజకీయాలకోసం ఉపయోగించుకుంటుందని తెలిపారు.

## శ్రీ విష్ణు దుర్గాదేవి అమ్మవారికి అభిషేకాలు అలంకరణ

చిల్పూర్, జూలై 21 ప్రభాతవార్త :



మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలో శుక్రవారం విష్ణు దుర్గాదేవి అమ్మవారికి వైభవంగా ఆలయ పూజారి బంగిమటం సాత్విక్ ఆధ్వర్యంలో గ్రామభక్తులతో దుర్గాదేవికి పాలాభిషేకం, అర్చనలు, ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ప్రత్యూషరెడ్డి, కొయ్యడ శ్రీధర్, కేసిరెడ్డి నిర్మల, పిట్టల రాజ్యలక్ష్మీ, కేశిరెడ్డి శోభ, సార రాజవ్వ, సోనాలి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

చిల్పూర్, జూలై 21 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలంలోని తెలంగాణ జీపీ ఉద్యోగ, కార్మికసంఘాల జేఏసీ నిర్వహించే సమ్మె కార్యక్రమంలో మండల అధ్యక్షులు జీడి ఆనందం, ప్రధాన కార్యదర్శి గుగులోతు రతన్‌సింగ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు గూడూరు భాస్కర్ పాల్గొన్నారు. సమ్మెకు వెన్నుకూన కుమార్, వెంకటాద్రిపేట ఎంపీటీసీ, వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సారయ్య, రాజేష్, హరిలాల్, శ్రీను, వెంకట్రాజ్యం, సుమన్, రాజు, రేణుక, స్వర్ణ, రాధిక, రజని, బాబు,అరవింద్, వెంకటలక్ష్మీ పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ గవర్నర్ వెంకటేశ్వరరావుకు ఘనస్వాగతం

రఘునాథపల్లి, జూలై 21 ప్రభాతవార్త :

లయన్స్‌క్లబ్ 320ఎఫ్ జిల్లా గవర్నర్ ఎన్.వెంకటేశ్వరరావు అమెరికాలోని బోస్టన్‌లో ప్రమాణస్వీకారం చేసిన తరువాత మొదటిసారి జిల్లాకు వస్తున్న సందర్భంగా వారికి స్థానిక లయన్స్‌క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి వారు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా బైక్‌ర్యాలీ నిర్వహించి స్థానిక విజయదుర్గా మాత ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. పూర్వజోన్ చైర్మన్ లయన్ గంద్ర శ్రీకాంత్, రీజియన్ చైర్మన్ రాపాక విజయ్, క్లబ్ అధ్యక్షుడు పి.శంకర్‌రెడ్డి, కార్యదర్శి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి కె.పదీప్‌కుమార్, సీనియర్ లయన్ శంకరయ్య, లక్ష్మణ్, రవికుమార్, అనిల్‌కుమార్, రాజు, శ్రీనివాస్, కృష్ణకుమార్ పాల్గొన్నారు.

## గాలి వానకు రోడ్డుపై కూలిన చెట్టు తొలగింపు

జనగామ రూరల్, జూలై 21 ప్రభాతవార్త :

గత రెండు మూడు రోజులనుంచి ఎడతెరిపి లేని వర్షాలకు గాలివానకు జనగామ– సిద్దిపేట జాతీయ రహదారిపై గురువారం రాత్రి చెట్టు కూలి పోవడంతో వాహన దారులు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. సమాచారం తెలుసుకున్న ఎంపీపీ కలింగరాజు రోడ్డుపై కూలిన చెట్లను దగ్గరుండి తొలగింపచేశారు. దీంతో రాకపోకలకు రూట్ క్లియర్ అయ్యింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హషీం, ఎంపీవో సంపత్‌కుమార్, లైన్‌మెన్ పంచాయతీ కార్యదర్శి ఇప్తాకారుద్దీన్, వీఆర్ఏ శ్రీనివాస్, వార్డుసభ్యులు సంపత్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.






## తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు పంచాయతీ కార్మికుల వినతి

ములకలపల్లి, జూలై 21 ప్రభాతవార్త :




ములకలపల్లి మండలంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘం జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన పంచాయతీ కార్మికుల సమ్మె 16వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా శుక్రవారం సమ్మె శిబిరం నుంచి పంచాయతీ కార్మిక సంఘ నేతలు, కార్మికులు తెలంగాణ తల్లి విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ తెలంగాణ తల్లి విగ్రహానికి, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు తమ సమస్యలు పరిష్కరించాలని వినూత్న రీతిలో వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు అవులూరి రాంబాబు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పంచాయతీల్లో చాలీచాలని వేతనాలకు పనిచేస్తూ పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో సమస్యలు తీరుతాయని ఏళ్ల తరబడి పనిచేస్తున్న కార్మికులకు న్యాయం జరగలేదని, వెంటనే తమ సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంటా శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు బైటి అశోక్, దొంతు సత్యం, గద్దల మహేష్, కె.సాయిరత్న, మేకల రమేష్, రామ్‌సురేష్, రాజ్‌కుమార్, సతీష్, రామకృష్ణ, శంకర్, బొబ్బిలి, బాబూరావు, శనగాని వెంకన్న, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి

ములకలపల్లి, జూలై 21 ప్రభాతవార్త :



ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని మూకమామిడి పంచాయతీ గుట్టగూడెంలో శుక్రవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మూకమామిడి పంచాయతీ గుట్టగూడెం గ్రామానికి చెందిన నవలం రామకృష్ణ(35) మూకమామిడిలోని పొలంలో విత్తనాలు చల్లి ట్రాక్టర్‌తో తిరిగి వస్తుండగా ఒక్కసారిగా ట్రాక్టర్ తిరగబడటంతో గిరిజన రైతు రామకృష్ణ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య నాగలక్ష్మి, ఒక కుమార్తె ఉన్నారు. సంఘటనకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## రోగులకు పండ్ల పంపిణీ

కొత్తగూడెం ప్రభాతవార్త :

నేషన్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్ అండ్ ఉమెన్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జాతీయ చైర్మన్ మహమ్మద్ మొహినుద్దీన్ పుట్టిన రోజును పురస్కరించుకుని శుక్రవారం కొత్తగూడెం ఏరియా ఆస్పత్రిలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త శోభన్ బాబు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ..చైర్మన్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ కనక లక్ష్మీ, ఆర్గనైజేషన్ సభ్యులు సరస్వతీ, ఎంజి సురేష్, వీరన్న, రాజకుమార్, రామకృష్ణ, అస్లాం శివ ప్రసాద్, రోజా, శోభా రాణి, సుజాత,తదితరులు పాల్గొన్నారు.



# అమరుల సంస్మరణ వారాన్ని గ్రామగ్రామాన జరపండి

**-సీపీఐ(మావోయిస్టు) మణుగూరు -పాల్వంచ ఏరియా కమిటీ కార్యదర్శి సూర్య**

**చర్ల, ప్రభాతవార్త :**
జూలై 28 నుండి ఆగష్టు 3 వరకు అమరుల సంస్మరణ వారాన్ని గ్రామగ్రామాన జరుపండి అంటూ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) మణుగూరు -పాల్వంచ ఏరియా కమిటీ కార్యదర్శి సూర్య పేరిట శుక్రవారం పత్రికలకు లేఖ విడుదల చేశారు. భారతవనిలో బ్రాహ్మణీయ మనువాద దోపిడి వ్యవస్థ నిర్మాణ లక్ష్యంతో ప్రజలపై బిజేపీ ప్రభుత్వం కొనసాగిస్తున్న విప్లవ ప్రతిఘాతుక సూరజ్ కుండ్ వ్యూహాత్మక దాడిని ప్రజా పోరాటాలను తీవ్రం చేసి ఓడించండి అంటూ పిలుపునిచ్చారు. దేశంలో ఊడలు దిగిన రివిజనిజాన్ని బ్రద్దలు కొట్టి దీర్ఘకాలిక ప్రజా యుద్ద విప్లవ పంథాను రూపొందించిన భారత విప్లవ మహా నాయకులు, మన పార్టీ నిర్మాతలు, ఉపాధ్యాయులు కామ్రేడ్ చారుమజుందార్, కామ్రేడ్ కన్హయ్ చటర్జీలు చూపిన మార్గంలో ప్రజల్ని సంఘటిత పరుస్తున్న తరుణంలో కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న నిర్బంధకాండ అయిన ఆపరేషన్ సమాధాన్ -ప్రహార్ వ్యూహాత్మక సూరజ్ కుండ్ దాడిని ప్రజల సంఘటిత శక్తితో ఎదిరిస్తూ ఓడిస్తూ నేలకొరిగిన



విప్లవ వీరులకు జోహార్లు అర్పించాలంటూ పిలుపునిచ్చారు. 2022 జూలై 28 నుండి 2023 జూలై 28 వరకు సంవత్సర కాలంలో 100మందికి పైగా విప్లవ కారులు అమరులయ్యారని, నిస్వార్ధంగా తమ కుటుంబాన్ని, భార్య పిల్లల్ని, బంధుమిత్రులను వదిలేసి తమ జీవితాన్ని ప్రజల కోసం అంకితం చేసి ఒక మనిషిని మరో మనిషి దోచుకోలేనటువంటి, అసమనతలు లేని వర్గాలు, వ్యక్తిగత అస్థి లేనటువంటి ఎలాంటి బేధాలకు తావు లేనటువంటి, సమ సమాజ స్థాపన కోసం అమూల్యమైన ప్రాణాలను అర్పించిన వీరయెాధుల, వీరవనితల జ్ఞాపకాలను నేమరేసుకుందాం, ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అమరుల సంస్మరణ వారాన్ని పిప్లవ పట్టుదలతో పాటించాలని పిలుపునిస్తున్నామని పేర్కొన్నారు.

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఎజెండా అయిన బ్రాహ్మణీయ మనువాద దోపిడి వ్యవస్థను నిర్మించడానికై తన అదికార శాఖయైన బిజేపీ గత 9 సంవత్సరాలుగా దేశాన్ని శాసిస్తూ కోర్టులను, జైళ్ళు సీబీఐ, ఈడీ, ఎన్ఐఏ ఉపా (యుఏపీఏ) లాంటి సంస్థల్ని, క్రూరమైన చట్టాలను ఉపయెాగించి ప్రశ్నించే వాళ్ళని, హక్కుల కోసం ఉద్యమించే ప్రజలను, ప్రతిపక్షాలను విప్లవోద్యమాన్ని జాతుల పోరాటాలను అణిచివేస్తున్నాయని, రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం తన తొమ్మిదేండ్ల కాలంలో రైతుల, కార్మికుల, ఉద్యోగుల, విద్యార్థుల, ఉపాధ్యాయుల, పోడు భూమి పట్టాల ఆది వాసీల, దళితుల, మహిళల సమస్యలను పరిష్క రించకుండా వారి పోరాటాలను, విప్లవోద్యమాన్ని అణచి వేస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను, ప్రజా ఉద్యమాల్ని, విప్లవోద్యమాలపై కొనసాగిస్తున్న ఫాసిజాన్ని ఓడించాలని, అందుకై దీర్ఘకాలిక ప్రజాయుద్ధంగా చేరండంటూ, నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయాలంటూ ఇదే అమరులకు ఇచ్చే నిజమైన నివాళి అని ఆ లేఖలో పేర్కొన్నారు.

# సింగరేణి జీఎంలకు ఘన సన్మానం



**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 21:**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో శుక్రవారం జీఎం(ఈఅండ్ఎం) సెంట్రల్వర్క్షాప్ ఎల్వీ.గణపతిరావు, జీఎం(ఈఅండ్ఎం)కార్పోరేట్ సి.స్వామినాయుడు, జీఎం(ఈఅండ్ఎం) కార్పోరేట్ జి.సూర్యకుమార్లు పర్యటించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో స్థానిక జీఎం కార్యాలయం కాన్ఫిరెన్సుహాలు నందు వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఏరియా జీఎం మాట్లాడుతూ ఈనెల పదవీవిరమణ పొందుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ముగ్గురు జీఎంలను సన్మానించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం వీసం కృష్ణయ్య, అధికారులు డి.వెంకటేశ్వర్లు, నర్సి రెడ్డి, వెంకటరమణ, ఎస్.రమేష్, వీరభద్రరావు, డాక్టర్ మేరీకుమారి, కె.వెంకట్రావు, శ్రీనివాసమూర్తి, వెంగళరావు, అనురాధ, రవీందర్, వీరభద్రుడు, షబ్బీరుద్దీన్, శ్రీనివాసరావు, బాబుల్రాజు పాల్గొన్నారు.

# బీటీపీఎస్లో సాక్షన్పోస్టులు మంజూరు చేయాలి

**- I535-కార్మిక సంఘం కేంద్రకమిటీ నాయకులు**



**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 21:**
భద్రాద్రి థర్మల్ పవర్స్టేషన్(బీటీపీఎస్)లో సాక్షన్ పోస్టులు మంజూరుచేయాలని 1535-కార్మిక సంఘం కేంద్రకమిటీ నాయకులు డిమాండ్చేశారు. శుక్రవారం బీటీపీఎస్ నందు జరిగిన కార్మికసంఘం సమావేశంలో సెంట్రల్కమిటీ ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, జెన్కో రాష్ట్ర అధ్యక్షులు పి.రాము పాల్గొని మాట్లాడారు. ఖర్మాగారంలో సాక్షన్ పోస్టులు లేకపోవడం వల్ల చాలా ఏళ్లుగా ఉద్యోగులకు పదోన్నతులు లభించడం లేదన్నారు. ఉద్యోగులకు పదోన్నతులు కలిగే డీపీసీ నిర్వహించడంలో ఆలస్యం జరుగుతుందన్నారు. తక్షణమే డీపీసీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఖర్మాగారంలో పనిచేస్తున్న ఉద్యోగులకు డస్ట్, కోల్ అలవెన్సులు వెంటనే మంజూరు చేయాలన్నారు. ఇప్పటికీ ఖర్మాగారంలో తాగునీటి సౌకర్యం, భోజనశాల లేవన్నారు. పని ప్రదేశాలలో తాగునీరు, భోజనశాలలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని బీటీపీఎస్ సీఈ బిచ్చన్నకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీటీపీఎస్ రీజియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.ప్రసాద్, ఎం.రాజమనోహన్, దానం నర్సింహారావు, వల్లమల్ల ప్రకాష్, సముద్రాల రాంబాబు, ఐతరాజు వెంకటేశ్వర్లు, సిద్ధుల హుస్సేన్, రఫీ, రాంచందర్, రవి, సుబానీ, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక మొహరం

## ఈ నెల 29న షహాదత్ వేడుకలు

**కరకగూడెం,ప్రభాతవార్తః**
కుల మతాలకు అతీతంగా జరుపుకునే పండుగల్లో ముఖ్యమైనది మొహరం పండుగ ముస్లింలు పవిత్రంగా జరుపుకునే మొహరం నెల.మొహరం నెలలోనే పదోరోజుకు ఎంతో ప్రత్యేకత ఉంది,మొహమ్మద్ ప్రవక్త మనువడైన హాజరత్ హుస్సేన్(ర.జి)శత్రువుల చేతిలో వీరమరణం పోందుతారు. ఆయనతో పాటు 70 మంది వరకు మొహ్మద్ ప్రవక్త వంశానికి చెందినవారు అమరులవుతారు.ఈ ఏడాది జూలై 29 ఈ పండుగ రానుంది.రంజాన్,బక్రీద్ తరువాత ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగల్లో మొహరం ఒకటి.పది రోజులపాటు చేసే ఈ పండుగ ఇస్లాంకు సంభందించిన ప్రవచనాలు మొహమ్మద్ ప్రవక్త బోధనలు వినిపిస్తాయి.దీన్నే పీర్ల పండగ అనికూడా అంటారు.మొహరం నెల పదోరోజున పీర్లను ఊరేగింపుగా తీసుక వేళుతారు. నగరాలు, పట్టనాలు గ్రామాల్లో పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. వాస్తవానికి మొహరం అనేది పండుగ కాదు.ఇస్లాం క్యాలెండర్ ప్రకారం తొలి మాసాన్ని మొహరం నెలగా పిలుస్తారు.ఈ నెలలోనే పదో రోజు హాజరత్ ఇమామ్ హుస్సేన్కు గుర్తుగా ప్రతిమలను ఊరేగించి తమ సంతాపం ప్రకటిస్తారు.ఈ ఏడాది జలై 29 ఈ పండగ రానుంది.

### పదోరోజుకు ఎంతో ప్రత్యేకత

మొహరం నెలలో పదో రోజుకు ఎంతో ప్రత్యేకత ఉందని చెబుతారు.వారి కథనం ప్రకారం మహమ్మద్ ప్రవక్త మనువడైన హాజ్రత్ హుస్సేన్ (ర.జి) శత్రువుల చేతిలో వీరమణం పొందారు.ఆయనతో పాటు 70 మంది వరకు మొహమ్మద్ ప్రవక్త వంశానికి చెందినవారు అమరులవుతారు.మొహమ్మద్ ప్రవక్త



మరణాంతరం హాజరత్ అబూబకర్ సిద్ధిఖ్,హాజరత్అలి,హాజరత్ఉమర్ సైతం సుపరిపాలనందిచారు.అయితే వీరి తరువాత వచ్చిన మావియా చక్రవర్తి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశాడు.అనంతరం తననుతాను యజీద్ ఖలీఫాగా ప్రకటించుకొని రాక్షసపాలన సాగించాడు.చెడు అలవాట్లకు బానిసైన యజీద్ ప్రజలను పిక్కుతినడం ప్రారంభించాడు.

### నమాజ్ చేస్తున్న సమయంలోనే..

దీంతో అతడి దురాగతాన్ని హాజరత్ హుస్సేన్ ఎదురించి ప్రజల పక్షాన నిలిచాడు శాంతి కోసం హుస్సేన్ ప్రతిపాదనలన్నీ యజీద్ తోసిపుచ్చి యుద్ధం ప్రకటించాడు.మొహరం నెల ఒకటో,రెండో రోజున ఇరాక్లోని కర్బలా మైదానంలో యుద్ధం ప్రారంభమైంది.ఎజీద్ సైన్యం హుస్సేన్తోపాటు కుటుంభ సభ్యులను చిత్రహింసలకు గురిచేసి మహిళలు,పసి పిల్లలను సైతం పాశవికంగా హతమార్చింది.మొహరం నెల పదవరోజు సాయంత్రం నమాజ్ చేస్తున్న సమయంలో ఇమామ్హుస్సేన్ను శత్రు సైన్యం చట్టుముట్టింది ప్రార్థనలో భాగంగా సజ్దా చేస్తున్న సమయంలో భూమిపై తల ఆన్చడంతో వెంటనే శత్రుసైనం హుస్సేన్ శిరస్సును ఖండించింది.హుస్సేన్ తలతో సైన్యం ఊరేగుతూ విజయెాత్సవం జరుపుకుంటుంది.

### హాజరత్ హుస్సేన్ శాపం

శత్రువుల చేతిలో 70 మంది వరకు మహమ్మద్ ప్రవక్త వంశానికి చెందినవారు అసువులుబాసారు.ఈ సందర్బంలో హాజరత్ హుస్సేన్ తెగకు శాపం పడతారు.ఈ తెగకు ఎప్పటికీ మోక్షం ఇవ్వొద్దని అల్లాహ్‌ను ప్రార్థిస్తూ ప్రాణాలు విడుస్తారు.యుద్దానంతరం యజీద్ తెగకు చెందినవారు పశ్చాతాపం చెంది దేవుడా మేము తప్పుచేశాము దైవ ప్రవక్త మొహమ్మద్ ప్రవక్త వంశానికి చెందిన వారిని మాచేతులతో హతమార్చాము కాబాట్టి మమ్మల్ని మన్నించమని గుండెమీద చేతులతో బాదుకుంటూ బిగ్గరగా ఏడూస్తు నిప్పులపై నడుస్తారు.అప్పటి నుంచి ప్రారంభమైన ఈసాంప్రదాయం నేటికీ కొనసాగుతుంది.

మరోవైపు మహమ్మద్ ప్రవక్త కుటుంబానికి చెంది వ్యక్తులు అమరులైన సందర్భంగా వారికి సంతాపంగా రెండు రోజులు ఉపవాసం పాటిస్తారు.మొహరం నెలలోనే 10,11 రోజుల్లో ఉపవాస దీక్ష పాటించడాన్ని ముస్లింలు పవిత్రంగా భావిస్తారు.మొమరం నెలలో ముస్లింలు తమ ఇళ్లలో ఎలాంటి శుభకార్యాలు నిర్వహించరు. ఇస్లాంను వ్యాపించజేసేందుకు తన ప్రాణాలను సైతం త్యాగంచేసిన హాజర్ ఇమామ్హుస్సేన్కు సంతాపం తెలిపే ఉద్దేశంతో దీన్ని పాటిస్తారు..

# వరదల పట్ల అప్రమత్తంగా ఉండండి

**-ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**

**చర్ల ప్రభాతవార్త:**
వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు అన్నారు. శుక్రవారం చర్ల మండలంలో తేగడ సుబ్బంపేట వరద ప్రభావిత గ్రామాలలో ఆయన పర్యటించారు. గోదావరి ప్రస్తుతానికి తగ్గుముఖం పట్టింది. వర్షాకాల సీజన్ కాబట్టి గోదావరికి వరదలు ఎప్పుడైన రావచ్చని అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసిల్దార్ భరణిబాబు, బీఆర్ఎస్ నాయకులు బోదెబోయిన బుచ్చయ్య, సోయం రాజారావు, సర్పంచ్ కాపుల కృష్ణ, కాకి అనీల్, దొడ్డి తాతారావు, సీతా పతిరాజు, పొలిన రామచంద్రరావు, కొటేరు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.






# గిరిజనుల అభివృద్ధి కోసం యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### -ఐటిడిఏ పీవో ప్రతిక్‌జైన్

భద్రాచలం ప్రభాతవార్త:

ఆదివాసి, గిరిజనుల కుటుంబాలు, గిరిజన విద్య, వైద్యం, గ్రామాలలోని మౌలిక వసతుల కల్పన, గిరిజన సంక్షేమం కొరకు సంబంధిత యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి శాఖలకు సంబంధించిన పనులు సక్రమంగా నిర్వహించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతిక్ జైన్ సంబంధిత యూనిట్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఐటీడీఏ యూనిట్ అధికారులతో గిరిజన సంక్షేమం కోసం ప్రవేశపెడుతున్న పథకాల గురించి అడిగి తెలుసుకుని ఆయన శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐటీడీఏ కార్యాలయంలో పనిచేసే యూనిట్ అధికారులు వారి శాఖలకు సంబంధించిన పనులు జాప్యం లేకుండా సక్రమంగా నిర్వహించాలని, ముఖ్యంగా గిరిజన విద్య, వైద్యం సంబంధించిన అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, గిరిజన విద్యార్థుల చదువుపై



ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు మంచి విద్యను అందించాలని, పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులు విధులు సక్రమంగా నిర్వహించేలా చూడాలని, సంబంధిత మానిటరింగ్ అధికారులు పాఠశాలలపై ప్రత్యే శ్రద్ధ చూపి పిల్లలకు సమయానుకూలంగా మెనూ ప్రకారం భోజనం అందించే విధంగా చూసి, సమయానుకూలంగా విద్యా బోధన చేయాలని, అలాగే వైద్య ఆరోగ్య సిబ్బంది గిరిజన గ్రామాలలో మాతృ శిశు మరణాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక దృష్టి సారించి వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉండేలా సౌకర్యాలు కల్పించాలని, వర్షాకాలం నడుస్తున్నందున మలేరియా, డెంగ్యూ అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని, ప్రతి పిహెచ్సిలో సరిపడా మందులుతోపాటు అంబులెన్స్‌లను కూడా అందుబాటులో ఉంచుకోవాలని, గోదావరి వరదలు వస్తున్నందున గిరిజనుల కుటుంబాలపై ప్రత్యేక దృష్టి సారించి డాక్టర్లు సిబ్బంది వారి హెడ్ క్వార్టర్‌లోనే ఉండి ఎప్పటికప్పుడు గ్రామాలలో గిరిజనుల ఆరోగ్య స్థితిగతులను, పరిస్థితులను గమనించి సమయానికి వైద్యం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్‌రాజ్, ఏఓ భీమ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్ఓ సురేష్‌బాబు, డిఎం జిసిసి విజయ్‌కుమార్, డిఎంహెచ్ఓ శిరీష, ఏసీఎంఓ రమణయ్య, ఏడి అగ్రికల్చర్ భాస్కర్, డిటిఆర్‌వైఎఫ్ఆర్ శ్రీనివాస్, ఉద్యానవన అధికారి అశోక్‌కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ఓ రాజ్‌కుమార్, జేడీఎం హరికృష్ణ, డాక్టర్లు చైతన్య, స్పందన తదితరులు పాల్గొన్నారు.



## త్వరితగతిన మంచినీటి సరఫరాలోని సమస్యలను పరిష్కరించాలి

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం వాటర్ సప్లై అండ్ వాటర్ సప్లై లీకేజీలపై కమీషనర్ ప్రతి డివిజన్ పంప్ ఆపరేటర్, లైన్మెన్, ఏఈ, డీఈ, ఈఈ, ఎస్ఈలతో మున్సిపల్ కమీషనర్ సమీక్ష నిర్వహించడం జరిగింది. ప్రతి డివిజన్ పంప్ ఆపరేటర్‌ని పిలిచి మీ డివిజన్‌లో ఎక్కడెక్కడ నీళ్లు రావట్లేదు, ఎక్కడెక్కడ పైప్ కలెక్షన్స్ లేవు, ఎక్కడెక్కడ పైపులు లీకేజ్ జరుగుతున్నాయో డివిజన్ వారీగా అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆ డివిజన్ సమస్యలు ఎప్పుడు క్లియర్ చేస్తారనేది, అక్కడే ఏఈ, డీఈలని అడిగి, వాళ్ల ఏ టైమ్‌లోపు ఆ ప్రాబ్లమ్స్ అన్ని క్లియర్ చేస్తారు అనేది నోట్ చేసుకోవడం జరిగింది. ఈ నోట్ చేస్తున్న డేట్ లోపు ప్రాబ్లమ్ స అన్ని క్లియర్ చేయాలని డీఈ, ఈఈలని ఆదేశించడం జరిగింది. ప్రది డివిజన్‌కి స్పెషల్ టీమ్స్ పెట్టి అక్కడ ఉన్న సమస్యలు త్వరగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించడం జరిగింది. ఈ వర్షాకాలంలో ఎక్కడ నీరు లీకేజ్ అవ్వకుండా చూడాలని, లీకేజీ అవడం వల్ల డివిజన్‌లో సప్లై చేసే నీరు కలుషితమయ్యే ఛాన్స్ ఉండడం వల్ల లీకేజీ సమస్యల్ని త్వరగా పూర్తి చేయాలని పబ్లిక్, మున్సిపల్ సిబ్బందిని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రంజిత్, పబ్లిక్ హెల్త్ ఏఈ, ఈఈ కృష్ణలాల్, డీఈలు, ఏఈలు, లైన్మెన్, పంప్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల విస్తరణ కోసం ఎంపీ రవిచంద్ర వినతి

### -సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరి

భద్రాచలం ప్రభాతవార్త:



ఖమ్మం జిల్లాలో రోడ్ల విస్తరణ, అభివృద్ధికి నిధులు మంజూరు చేయాల్సిందిగా కేంద్ర మంత్రి గడ్కరీకి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వినతిపత్రం అందించారు. కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. పార్లమెంటులోని మంత్రి ఛాంబర్‌లో శుక్రవారం మధ్యాహ్నం ఆయన గడ్కరీని కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో తల్లాడ నుండి కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి మార్గాన్ని మరింత విస్తరిస్తూ, అభివృద్ధి పర్చుతూ, సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాల్సిందిగా వినతిపత్రం అందజేశారు. ఇందుకు అవసరమైన నిధులను మంజూరు చేయవలసిందిగా ఎంపీ రవిచంద్ర కోరగా, మంత్రి గడ్కరీ వెంటనే సానుకూలంగా స్పందిస్తూ అధికారులకు తగు ఆదేశాలిచ్చారు.

## గెస్ట్ లెక్చరర్లను తొలగించడం అన్యాయం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

రాష్ట్రవ్యాప్తంగా 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 1654 మంది అతిధి అధ్యాపకులను కొనసాగించాలని పీడీఎస్‌యు, పీవైఎల్ రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా శుక్రవారం ఖమ్మం కలెక్టరేట్ ముందు నిరసన, కలెక్టర్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి జి.మస్తాన్, పీవైఎల్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మాదారపు ఉమాశంకర్‌లు మాట్లాడుతూ.. కళాశాల విద్యా కమీషనర్ ఏకపక్షంగా అందరినీ తొలగించి కేవలం పీజీలో మెరిట్ ప్రకారం తిరిగి గెస్ట్ లెక్చరర్ల నియామకాలను భర్తీ చేస్తామని ప్రకటించడం జరిగిందని, ఇది ఇప్పటికే పనిచేస్తున్న 1654 మంది గెస్ట్ లెక్చరర్‌లకు తీవ్రమైన అన్యాయం చేయడమని, కేవలం పీజీ మెరిట్‌తో నియామాకలు చేపడితే



పిల్లలకు ఏ విధంగా న్యాయమైన విద్య అందుతుందో నవీన్ మెటల్ స్పష్టత ఇవ్వాలని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా అసెంబ్లీలో ఇటీవల గెస్ట్ లెక్చరర్‌ల అందరికీ ఉద్యోగ భద్రత కల్పిస్తామని, వారి వేతనాన్ని పెంచుతామని హామీ ఇచ్చారు. దీనిని అమలు చేయాలని, జీవో నెంబర్ 1145 ప్రకారం గెస్ట్ లెక్చరర్స్ అందరినీ కొనసాగించాలని కోరారు. గెస్ట్ లెక్చరర్‌ల పొట్ట కట్టే విధంగా వ్యవహరిస్తున్న నవీన్ మెటల్‌ను వెంటనే తన పదవి నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి బేతంపూడి నాగరాజు, మనోజ్, పిడిఎస్‌యు జిల్లా నాయకులు సాగర్ ఆర్‌కే, నాగరాజు, ప్రభు, అర్జున్, జస్వంత్, మనోజ్ పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో డెంగ్యూ దూరం: నగర మేయర్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



పరిసరాల పరిశుభ్రతతో రోగాలు దరిచేరవని మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. 50వ డివిన్ బుర్హాన్ పురం చెరువు కట్ట కాలనీ, నందు డ్రై డే ఫ్రై డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పర్యటించారు. 50వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్‌కుమార్‌తో కలిసి నీటి నిల్వలు తొలగించారు. ఇంటింటికి తిరుగుతూ డివిజన్‌లో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రాపర్తి శరత్‌కుమార్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, జవాన్ స్వాతి, ఆర్పిలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, డివిజనన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గోదావరి తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



వర్షాలు, వరదలు పట్ల గోదావరి నది తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ప్రభుత్వం అండగా ప్రభుత్వ విఫ్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. శుక్రవారం దుమ్ముగూడెం మండలంలోని బైరాగులపాడు, సున్నంబట్టి గ్రామాలను ఆయన సందర్శించారు. ఆ గ్రామాలను మధ్య ప్రధాన రహదారిపై గత నాలుగు రోజులుగా వర్షపు నీరు చేరి రాకపోకలకు అంతరాయంగా ఉండడంతో ఆ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, అధికారులతో ఆయన మాట్లాడుతూ .. వర్షాలు, వరదలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ అదికారులు గోదావరి నది పరివాహక గ్రామాలలో నిత్యం పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా గత సంవత్సరం గోదావరి వరదలకు పూర్తిగా మునిగి తీవ్రంగా నష్టపోయామని సున్నంబట్టి గ్రామస్తులు ఆయనకు తెలిపారు. ఈ సంవత్సరం ముందు జాగ్రత్త చర్యగా ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలి వెళ్ళాలని, ఆయన గ్రామస్తులకు తెలిపారు. స్థానిక వైద్యసిబ్బందితో ఆయన మాట్లాడుతూ .. వర్షాలు, వరదలు వస్తున్న క్రమంలో విషసర్పాలు వల్ల ప్రజలకు ఇబ్బందులు ఉంటాయని, తగిన మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్, స్థానిక సర్పంచ్ జుంజురి లక్ష్మి, స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి వేముల రాజేశ్వరి, యంబడి అర్జున్, జుంజురి జైసింహా, బోదెబోయిన బుచ్చయ్య, ఎం.డీ.జానిపాషా, పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# పునరావాస కేంద్రాన్ని సందర్శించిన జెడ్‌పీ సీఈఓ

అశ్వాపురం,జులై21,ప్రభాతవార్త.



ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న భారీవర్షాలకు భద్రాచలంవద్ద గోదావరి వరదల మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు తలదాచుకునేందుకు శుక్రవారం మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌ను, మొండికుంటలోని కేవీఆర్ ఫంక్షన్ హాల్‌ను అధికారులు పునరావాస కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. అ మెర్గా,అమ్మగారిపల్లి పంచాయతీల ముంపు బాధితులకు బీసీ హాస్టల్‌లో, చింతిర్యాల, ఆనందాపురం,నెల్లిపాకబంజర ముంపు బాధితులకు కేవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాట్లు చేశారు. పునరావాస కేంద్రాలలో మండల వైద్యాధికారి సంకీర్తన మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా పరిషత్ సీఈఓ విద్యాలత మొండికుంటలోని పునరావాస కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. బాధితులకు మౌలిక వసతులు శానిటేషన్, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని,ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని,అధికారులు అన్నివేళలా అందుబాటులో వుండాలని ఆదేశించారు. ఎంపీపీ ముత్తినేని సుజాత,జిల్లా పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దీన్,ఎంపీడీఓ వరప్రసాద్, యుడిసి పద్మావతి,ఫ్లడ్ డ్యూటీ అధికారి ప్రేమ్‌సాగర్,పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఐగా బాధ్యతలు స్వీకరించిన రవీందర్

అశ్వాపురం,జులై21,ప్రభాతవార్త.



అశ్వాపురం పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా రవీందర్ యాదవ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్‌హెచ్ఓగా విధులు నిర్వర్తించిన చెన్నూరి శ్రీనివాస్ హైదరాబాద్ బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐను దోసపాటి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు దోసపాటి పిచ్చేశ్వరరావు,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,సీనియర్ నాయకులు ఈదర సత్యనారాయణ,వెన్న అశోక్‌కుమార్,నేలపట్ల సత్యనారాయణరెడ్డి, లంకెల రమేష్,గద్దల రామకృష్ణ,ఎస్‌కే నయీమ్ తదితరులు కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## 16వ రోజుకు చేరిన పంచాయతీ కార్మికుల సమ్మె



అశ్వాపురం,జులై21,ప్రభాతవార్త.

తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శుక్రవారంకు 16వ రోజుకు చేరింది. తెలంగాణ జన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి,మండల అధ్యక్షుడు సురకంటి ప్రభాకర్‌రెడ్డి పంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగాలొస్తాయని యువత పోరాడి సాధించుకున్న తెలంగాణాలో ఉన్న ఉద్యోగాల భద్రత కోసం సమ్మెలు,పోరాటాలు చేయాల్సి దుస్థితి ఏర్పడిందన్నారు. పంచాయతీలను శుభ్రపరిచే కార్మికులకు రాని అవార్డులు,రివార్డులు సర్పంచులకొస్తాయని ఎద్దేవా చేశారు. రోజుకూలీ 300రూపాయలు పడని పంచాయతీ కార్మికులకు ప్రభుత ్వం నాలుగు మాసాలకొకసారి జీతాలు చెల్లిస్తే ఆకాశన్నంటుతున్న ధరలతో కార్మికులు పిల్లల్ని ఎలా పోషిస్తారని ప్రశ్నించారు. కోటి ఆశలతో ఎదురుచూస్తున్న పంచాయతీ కార్మికుల సమ్మెకు సర్పంచులు మద్దతు తెలియజేయకుండా తాత్కాలిక కూలీలతో చేయించాలని చూడటం దుర్మార్గమన్నారు. పల్లెల్లో పారిశుధ్యపనులను యదాతథంగా కొనసాగించేందుకు,ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే పంచాయతీ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఈ నెల24న కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం

అశ్వాపురం,జులై21,ప్రభాతవార్త.

ఈ నెల24న మణుగూరు మండలం,గుట్టమల్లారంలోని హనుమాన్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య,పార్టీ రాష్ట్ర ప్రచారకమిటి కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరవుతున్నారని శీనన్న సైన్యం మండల కన్వీనర్ ముత్తినేని శ్రీనివాసరావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## గోదావరి ముంపు గ్రామాలను సందర్శించిన ప్రజాప్రతినిధులు

పినపాక,జులై21,ప్రభాతవార్త.



మండలవ్యాప్తంగా మూడురోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గోదావరి వరదముంపు గ్రామాలైన టి కొత ్తగూడెం, భూపతిరావుపేటలో శుక్రవారం ఎంపీపీ గుమ్మడి గాంధీ,పినపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షులు రవి శేఖరవర్మ,ఆత్మ కమిటి చైర్మన్ పొనుగోటి భద్రయ్య,ఎంపీటీసీ పోలిశెట్టి హరీష్,స్థానిక ప్రజాప్రతినిధులు పర్యటించి సమీక్షించారు. ప్రభుత్వవిప్ రేగా కాంతారావు ఆదేశాలమేరకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి జానంపేట,భూపతిరావుపేట గ్రామాలను సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా వుండాలని,వరదలు ఎక్కువైతే పునరావాస కేంద్రాలకు వెళ్ళేందుకు సిద్దంగా వుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపీపీ దాట్ల వాసుబాబు,సొసైటీ డైరెక్టర్ కామేష్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుల్లిబాబు, ధర్మయ్య, లక్ష్మయ్య, వీర్రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## నిత్యావసర సరుకులు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, జూలై21:

మండలంలోని సంతోష్‌నగర్ గ్రామంలోగల బాలవెలుగు పాఠశాల విద్యార్థులకు శుక్రవారం మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు పుట్టినరోజు సందర్భంగా సింగరేణి ఉద్యోగులు ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు, బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ.నాసర్‌పాష, ఎండీ.అమీన్, పప్పులజాన్, వెంకన్న, ఉపేందర్, కుద్దూస్, జగన్, మార్స్, ఆంథోని, మదార్‌సాహెబ్, జగన్, జానీ, యాకూబ్, జహీర్, శ్రీను, రాజ్‌కుమార్, గఫూర్, అనిల్, గాలీబ్‌పాష, మునీమ్, నయీమ్, పాఠశాల నిర్వాహకులు జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

- మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై21:



వరుసగా మూడు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు అన్నారు. ఆయన శుక్రవారం బీఆర్ఎస్‌పార్టీ నాయకులతో కలిసి మండలంలోని కొండాయిగూడెం వద్ద గోదావరి వరద ప్రవాహాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వర్షాలు భారీగా కురుస్తున్నందున ఎగువ ఉన్న ప్రాజెక్టుల గేట్లు ఎత్తడంతో గోదావరిలోకి భారీగా వరదనీరు చేరి ప్రవాహం పెరుగుతుందని, ముంపు ప్రాంతాల్లో అధికారులు ప్రజలను అప్రమత్తం చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వరద ఉధృతిని దృష్టిలో ఉంచుకొని మత్యకారులు చేపలవేటకు వెళ్లవద్దన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షులు ముత్యం బాబు, నాయకులు తడికమల్ల ప్రభుదాసు, మామిడిపెల్లి సీతారాములు, బోయిళ్ల రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మణుగూరు, ప్రభాతవార్త, జూలై21:



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం సుందరయ్యనగర్ నందు ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని గ్రామస్తులకు డాక్టర్ అనేష అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, నాగజ్యోతి, జ్యోతి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## దానధర్మ ట్రస్ట్ నిత్యావసర సరుకులు పంపిణీ

పినపాక, ప్రభాతవార్త, జూలై21:

మండలంలోని చింతలబయ్యారం గ్రామానికి చెందిన తోట తిరుపాల్, పానెం రాణి, పొనగంటి పార్వతమ్మ పూరిండ్లు వర్షానికి కూలిపోవడంతో వారికి దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధ ఆధ్వర్యంలో శుక్రవారం బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ట్రస్ట్ సభ్యులు లక్ష్మి, శ్యామల, నర్సమ్మ, యూత్‌నాయకులు సతీష్, కిషోర్, మహేష్, పరమేష్, పోశాలు, ఖాదర్‌బాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనకు నిరసనగా దిష్టిబొమ్మ దహనం




ఇల్లెందు, ప్రభాతవార్త :

మణిపూర్‌లో కుకి తెగకు చెందిన ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి, లైంగిక దాడి చేసిన నేరస్తులను కఠినంగా శిక్షించాలని, మణిపూర్‌లో అల్లర్లను నియంత్రించిందేకు సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని కోరుతూ పీవోడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ, యదళ్లపల్లి సావిత్రిలు డిమాండ్ చేశారు. ఇల్లెందులో మండల కార్యదర్శి గంగాధర భాస్కర్ ఆధ్వర్యంలో గోవింద్ సెంటర్ లో పీవోడబ్ల్యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో శుక్రవారం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మణిపూర్‌లో ముగ్గురు ఆదివాసీ మహిళలను వివస్త్రలను చేసి పోలీసుల ఎదుటే ఊరేగించి లైంగిక దాడి జరిపిన నేరస్తులపై ఎటువంటి కేసు నమోదు చేయకుండా నెల రోజుల నుంచి ఈ విషయాలను బయటకు రానీయకుండా గోప్యంగా ఉంచడం కోసం ఇంటర్నెట్ సౌకర్యాలను సైతం రద్దు చేయించడంలో అక్కడి పాలకుల పాత్ర కూడా ఉందని తక్షణమే దాడి చేసి నేరస్తులను శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశమంతా నిరసన వెల్లువ కొనసాగుతుండటంతో నేరస్తులలో ఒకరిని అరెస్ట్ చేసి చేతులు దులుపుకున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ముఖ్యమంత్రి, ప్రధాని కనీసం నోరు మెదపడం లేదని, ఆదివాసీ తెగకు చెందిన రాష్ట్రపతి మహిళాగా ఉండి కనీసం మాట్లాడక పోవడం బాధాకరమన్నారు. మణిపూర్ కాంగోపోక్సీలో మహిళలపై అమానుష కాండకు కారకులైన నేరస్తులందరినీ తక్షణమే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఇల్లెందుపట్టణ కార్యదర్శి యాకూబ్ షావలి, పీవోడబ్ల్యూ జిల్లా నాయకురాలు రేసు సరిత, కోరం ముత్తమ్మ, గుగులోతు కమలమ్మలు పాల్గొన్నారు.

## పార్టీలు వేరైనా అన్నదమ్ముల్లా కలిసి ఉండాలనేదే హరిప్రియ లక్ష్యం

### అభివృద్ధిపై బహిరంగ చర్చ సవాలుకు సిద్ధమా...?



కామేపల్లి, జూలై 21 ప్రభాతవార్త:

60ఏళ్ళలో జరగని అభివృద్ధిని కేవలం నాలుగేళ్ళలోనే చేసి చూపించిన ఘనత ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియహరిసింగ్ నాయక్‌కే దక్కుతుందని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, ఎంపీపీ బానోత్ సునీత రాందాస్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ అంతోటి అచ్చయ్య అన్నారు.కామేపల్లి మండలం ముచ్చర్ల శ్రీలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ....గోవింద్రాల సంఘటనలే పునరావృత్తమైయితే దాడులకు ప్రతిదాడులు తప్పవని, ఆ రోజు ఎమ్మెల్యే హరిప్రియ సూచనతోనే కాంగ్రెస్ వారిపై ఎటువంటి ప్రతి దాడులకు దిగలేదని ఇది పాత కాంగ్రెస్ నాయకులు గుర్తు పెట్టుకుంటే మంచిదని అన్నారు.గడచిన 4సంవత్సరాల కాలంలో పాత కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య ఎటువంటి తగాదాలు లేవన్నారు.చేసిన అభివృద్ధిని జీర్ణించుకోలేకనే ఎమ్మెల్యేపై అర్ధరహితమైన ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు.సత్వరమే విమర్శలను వెళ్ళినాడాలని, అసత్య ప్రచారానికి స్వస్తి పలకాలని అభివృద్ధికి తోడ్పడాలని కాంగ్రెస్ పార్టీ వారిని కోరారు.పార్టీలు వేరైనా అన్నదమ్ముల్లా కలిసి ఉండాలనేదే ఎమ్మెల్యే హరిప్రియ అభిమతం అన్నారు.అభివృద్ధిపై బహిరంగ చర్చ సవాలుకు సిద్ధమా...? అని అన్నారు.ఎమ్మెల్యేను విమర్శించిన,అర్ధరహిత ఆరోపణాలు చేసిన సహించమని హెచ్చరించారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు వడియాల కృష్ణారెడ్డి, మూడు కృష్ణప్రసాద్ నాయక్, సామమోహన్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ తీర్దాల చిదంబరావు, సర్పంచ్.లూసీ,కన్నమాల రాంబాబు, గండమాల చందర్‌రావు, కొమ్మినేని శ్రీనివాస్‌రావు, ధనియాకుల మాధవరావు, ఎడ్లపల్లి శేషగిరిరావు, కొత్తలింగాల కోట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు,సర్పంచ్ లకావత్ బీమా,ఐతనబోయిన విఠల్,ముప్పాల రాము,సత్యం,రాయల చిన్న వెంకటేశ్వర్లు,బానోత్ రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురుస్తుండటంతో రైతుల కష్టాలు తెలుసుకున్న ఎమ్మెల్యే



ఇల్లెందు, ప్రభాతవార్త :

ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలు, రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకునేందుకు ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ శుక్రవారం ఇల్లెందు మండలంలో పర్యటించారు. మామిడి గుండాల గ్రామ పంచాయతీ మేడికుంట వాగు పొంగి పొర్లి ప్రవహిస్తుండగా, రామచంద్రాపురం వెళ్లే రహదారి రాకపోకలు పూర్తిగా నిలిచి పోయాయి. అక్కడకు వెళ్లి పరిశీలించారు. మేడికుంట రామచంద్రాపురం రహదారి పూర్తిగా దెబ్బతినడంతో ప్రతీ వర్షాకాలం ఇదే సమస్య ఎదురౌతుందని రైతులు విన్నవించారు. ఆ రహదారికి సబంధించి అతి కొద్ది రోజుల్లోనే పరిష్కారం లభిస్తుందని గ్రామస్తులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వాగుపొర్లి ప్రవహిస్తుండగా ఆప్రాంతానికి వెళ్లి తిలకించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచి కుంజ కృష్ణ, మండల వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శీలం రమేష్, కోఆప్షన్ సభ్యుడు ఘాజి, నాయకులు సూర్నపాక ప్రభాకర్, నీలం రాజశేఖర్, అశోక్, హుస్సేన్, రైతులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షునిగా పురుషోత్తం

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కమిటీలను ప్రకటించారు. ఇల్లెందు పట్టణానికి చెందిన గౌరిశెట్టి పరుషోత్తం వాణిజ్య విభాగ కమిటీ అధ్యక్షునిగా నియమించినట్లు ఇల్లెందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ శుక్రవారం తెలిపారు. పురుషోత్తం 1982 పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్నారు. గతంలో వాణిజ్య విభాగం పట్టణ ప్రధాన కార్యదర్శిగా కూడా పని చేశారు. ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పని చేశారు. టీడీపీ రాష్ట్రంలో ఎంత అభివృద్ధి చేసింది అని రాజకీయంగా కూడా బడుగు బలహీన వార్గలకు ప్రోత్సహించిన పార్టీ టీడీపీయేనని పురుషోత్తం తెలిపారు. తన ఎంపిక పట్ల కృషి చేసిన పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, పార్లమెంట్ అధ్యక్షుడు రాంచందర్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముద్రగడ వంశీలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పురుషోత్తం తెలిపారు.

## ముచ్చర్ల రామస్వామి గుట్టపై వరద కాల్వలు



కామేపల్లి, జూలై 21 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల రామస్వామి గుట్టపై వరద కాల్వల తవ్వకాలను ఉపాధి హామీ కూలీలు శుక్రవారం చేపట్టారు. అట్టి పనులను సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ పరిశీలించారు.కొలతలు ప్రకారం



కాల్వలను తవ్వాలని కూలీలకు ఈ సందర్భంగా సూచించారు.అనంతరం నర్సరీని సందర్శించి మొక్కల సంరక్షణకు సంబంధించి కూలీలకు పలు సలహాలు,సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బానోత్ రవికుమార్,ఇజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ మంజుల,ఉపాధికూలీలు, మఠామేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.




## మణిపూర్ సంఘటనకు ప్రధానమంత్రి బాధ్యత వహించాలి



గుండాల, జులై 21 ప్రభాతవార్త :

మణిపూర్ ఆదివాసీ మహిళలపై విచక్షణా రహితంగా నగ్నంగా బజారులో తిప్పి అత్యాచారంచేసి హత్యచేసిన దుండగులను నడి రోడ్డుపై ఉరితీయాలని ముక్తి సత్యం, కొమరం శాంతయ్య, గుంపిడి వెంకటేశ్వర్లు, ఈసం పాపారావు, తోలెం సాంబయ్య, కోడెం వెంకటేశ్వర్లు, వి చంద్రయ్యలు అన్నారు. మండల కేంద్రంలో ప్రధాన రహదారిగుండా శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో కుకీ, నాగ గిరిజన మహిళలపై సామూహిక అత్యాచారంచేసి నగ్నంగా ఊరెగింపునిర్వహించి హత్యచేసిన సంఘటనపై ప్రధానమంత్రి, మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలే భాద్యత వహించాలని అన్నారు. బిజేపీ ప్రభుత్వం నిందితులను తక్షణమే శిక్షించకుండా కాలయాపన చేయడం వెనుక ఆంతర్యమేమిటని అన్నారు. వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను మందలించడంతో ప్రధానమంత్రి మోడీ స్పందించారని అన్నారు. సంఘటన జరిగిన విషయంపై మణిపూర్ సిఎం తక్షణమే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేసారు. అల్లర్లపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని సిట్టింగ్ జడ్జితో విచారణజరిపి హోంమంత్రి అమిత్‌షా పాత్రపై విచారణ జరిపాలని వారు డిమాండ్ చేసారు. గిరిజనులపట్ల, మహిళలపట్ల సంఘపరివార్ చేస్తున్న అఘాయిత్యాలు, దుర్మార్గాలు, అత్యాచారాలు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పొంబోయిన ముత్తయ్య, కల్తి కృష్ణారావు, కోరం సీతారాములు, కన్నయ్య, నర్సింహారావు, కొమరం శ్రీను, పూనెం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి



గుండాల, జులై 21 ప్రభాతవార్త :

రాష్ట్రంలో గ్రామపంచాయితీ కార్మికులు గత 16 రోజులుగా సమ్మె కొనసాగుతుందని తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని జెఏసి నాయకులు కొమరం శాంతయ్య, ఎంపిపి ముక్తి సత్యం, తోలెం సాంబయ్యలు అన్నారు. మండల కేంద్రంలో సమ్మెచేస్తున్న కార్మికులకు శుక్రవారం సంఘీభావం తెలిపిన అనంతరం వారు మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. పంచాయితీ కార్మికుల వేతనాలు నామమాత్రంగా ఉన్నాయని జివో 60 ప్రకారం వేతనాలు పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కార్మికులను అధికార్లు బెదిరింపులకు గురిచేస్తున్నారని వారి డిమాండ్లను పరిస్కరించి అండగా ఉండాలని కోరారు. నరేష్, లాలయ్య, వై వెంకన్న, రాంబాబు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ మారణహోమం బాధ్యులను కఠినంగా శిక్షించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, , (ప్రభాతవార్త)
మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న మారణహోమం, దౌర్జన్యకాండకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ గిరిజన సామాజిక చైతన్యవేదిక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం దళిత, గిరిజన, విద్యార్థి, ప్రజాసంఘాల నాయకులతో కలసి స్థానిక అంబేద్కర్‌సెంటర్‌లో తీవ్రంగా ఖండించారు. మణిపూర్ రాష్ట్రంలో గత 79రోజులుగా మొయిలి తెగకు చెందిన ముఖ్యమంత్రి అనుచరులు కుకి తేగపై మారణహోమం, దౌర్జన్యాలకు పాల్పడుతూ



వంద లాది మంది గిరిజనులను చంపుతుంటే అక్కడి ప్రభుత్వం గాని, కేంద్రప్రభుత్వం గాని పట్టించుకో పోవడం దారుణమన్నారు. మహిళలను వివస్త్రను చేసి దాడిచేయడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే అన్నారు. దేశ సమగ్రతను కాపాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వాలు రెండు నెలలుగా ఇంటర్‌నెట్ బంద్‌చేసి అక్కడ చేస్తున్న దౌర్జన్యకాండను బయటకు రాకుండా చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. వెంటనే దాడులను అరికట్టి గిరిజనులకు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ గుగ్గిళ్ళ పీరయ్య, కెవిపిఎస్ దుడ్డెల రాంమూర్తి, ఎల్‌హెచ్‌పిఎస్ భీమానాయక్, సమాజ్‌వాదిపార్టీ అడ్వకేట్ కొప్పుల రమేష్, వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీను, డిబిఎస్‌ఎఫ్ పొలెపాక వెంకన్న, స్వేఛ్ఛ జెఎసి రషీద్, భూక్య శ్రీను, మంగిలాల్, శివాజి తదితరులు పాల్గొన్నారు.




## అయ్యప్ప దేవాలయంలో అన్నదానం

దమ్మపేట ఏజెన్సీ, జూలై 21, (ప్రభాతవార్త):
మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్పస్వామివారి దేవాలయంలో శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పసుమర్తి రామభద్రం మాట్లాడుతూ ప్రతి శుక్రవారం కనకదుర్గమ్మ అమ్మవారికి పూజలు చేయడం జరుగుతుందన్నారు. దాతల సహాయ సహకారాలతో ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. అన్నదాన కార్యక్రమానికి విరాళాలు అందజేయాలనుకున్న దాతలు ఆలయ కమిటీని సంప్రదించాలని కోరారు.

# జోరువానలో ఎమ్మెల్యే రెడ్యా ప్రచారం

### -పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం
### -జర్నలిస్టులకు 20ఇళ్లు మంజూరు



కురవి, జూలై21, (ప్రభాతవార్త)
గత ఐదు రోజులుగా జోరువానలో ఏడుపదుల వయసు దాటిన డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ప్రచారాన్ని కొనసాగించారు. ఏ తండాకు వెళ్లిన గిరిజన ప్రజలు నృత్యాలతో స్వాగతాలు పలుకుతున్నారు. కురవి మండల శివారు తండాలైన తులిస్యతండా, బోడతండా, బీమ్యతండా, ఉప్పలతండా, భద్రుతండా, లచ్చిరాంతండా, బానోత్‌తండా, లింగ్యతండా, మూడుగుడిసెల తండా, రేకులతండా, రామచంద్రాపురం, కురవి మండలకేంద్రంలో రెడ్యా ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయా తండాల్లో నృత్యాలతో తండా గిరిజనులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలతో పాటు మండలకేంద్రంలో జరిగిన ముగింపు సమావేశంలో ఎమ్మెల్యే రెడ్యా మాట్లాడారు. మండలకేంద్రంలో జర్నలిస్టులు కొంతమందికే గతంలో ఇళ్లు మంజూరు చేశారని మరికొంతమందికి ఇళ్లు మంజూరు చేయాలని రెడ్యానాయక్‌కు వినతిపత్రం అందజేయగా వెంటనే స్పందించి 20మందికి ఇళ్లు మంజూరు చేశారు. అయితే మంజూరు చేసిన ఇళ్లలో గతంలో జర్నలిస్టులకు ఎక్కడైతే ఇచ్చారో అక్కడే స్థలాన్ని కేటాయించి ఇళ్లు కట్టించి ఇవ్వాలని జర్నలిస్టులు కోరారు. మండలంలోని శివారు తండాల్లో జిపి భవనానికి రూ.20లక్షలు, కురవి నుండి మొగిలిచెర్లకు రూ.కోటితో బిటిడబుల్‌రోడ్డు, లింగ్యతండా శివారు తండాలను కలుపుతు రూ.50లక్షలతో సిసిరోడ్డు, రూ.కోటితో రింగ్‌రోడ్డు, మండలకేంద్రంలో రూ.50లక్షలతో సిసిరోడ్ల ప్రారంభోత్సవం, జర్నలిస్టులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేశారు. తాను చేసిన అభివృద్ధి ఏ నియోజకవర్గంలో ఎవరు చేయలేదని, ప్రతి తండాకు బిటిరోడ్డు సౌకర్యం కల్పించిన ఘనత తనదే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుగులోతుపద్మావతిరవినాయక్, బజ్జూరి ఉమాపిచ్చిరెడ్డి, తోట లాలయ్య, సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహారావు, మూడు శ్రీనుజ్యోతి, ఎంపిటిసి చిన్నం భాస్కర్, ఎంపిడివో సరస్వతి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దున్నపోతుకు వినతిపత్రం ఇచ్చి జిపి కార్మికుల నిరసన



అశ్వారావుపేట రూరల్, జూలై 21 (ప్రభాతవార్త):
పలు డిమాండ్ల సాధనలో భాగంగా గ్రామ పంచాయతీ కార్మికులు తలపెట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 16వ రోజుకు చేరుకుంది. ఈక్రమంలో కార్మికులకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ కార్మిక జెఎసి ఆధ్వర్యంలో దున్నపోతుకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. అనంతరం కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ పాలకులు తమకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతూ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి జిపి కార్మికులకు చర్చలకు పిలవాలని కోరారు. మా హక్కులను సాధించుకునేందుకు పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మట్లకుంట కామేశ్వరావు, నర్సింహ, నాగేంద్రరావు, కట్ట శ్రీను, భవాని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లిఖార్జునఖర్గే జన్మదిన వేడుకలు



మహబూబాబాద్, జూలై21, (ప్రభాతవార్త)
మున్సిపాలిటి పరిధిలో శుక్రవారం ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గె జన్మదిన వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏఐసిసి ఆదివాసి వైస్‌చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్ క్యాంపు కార్యాలయంలో కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. ఒక దళితజాతికి చెందిన నిరుపేద కుటుంబంలో జన్మించిన ఖర్గేకు అత్యున్నత పదవి అయిన ఏఐసిసి అధ్యక్షులుగా నియమించడం కాంగ్రెస్‌పార్టీకి, దళితజాతికి గర్వకారణం అన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మూడు రాష్ట్రాలలో బిసి ముఖ్యమంత్రిని చేయడం ఒక్క కాంగ్రెస్‌పార్టీకే సాధ్యమన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే దళిత, గిరిజన, ఎస్సి, ఎస్టి వర్గాలకు రాజ్యాధికారం దక్కుతుందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జిన్నారెడ్డి పద్మజవెంకటేశ్వర్లు, ఎస్టిసెల్ రాష్ట్ర కార్యదర్శి వెంకటనాయక్, ఒబిసి పట్టణ అధ్యక్షుడు లింగాల వీరభద్రం, మాజీ పట్టణ అధ్యక్షుడు ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, తిప్పర్తి శ్రీధర్, ప్రసాద్‌నాయక్, సీతారాములు, శంకర్‌నాయక్, నరేష్‌నాయక్, బాలాజీ, శివయాదవ్, చారి, యుగందర్‌రెడ్డి, శ్రీనునాయక్, యాకుబ్‌పాషా, విజయలక్ష్మి, దుర్గేష్, సతీష్ పాల్గొన్నారు.

### ఘనంగా ఖర్గే జన్మదిన వేడుకలు



కురవి, జూలై21, (ప్రభాతవార్త)
ఆల్‌ఇండియా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పార్టీ అన్నివర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి పాటుపడుతుందన్నారు. కర్ణాటక రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో పార్టీ విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించాడన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ రాజేంద్రకుమార్, వీరన్న, లక్ష్మయ్య, కత్తి వెంకన్న, వీరభద్రం, చిన్నం గణేష్, ఆనందం, వీరనన, శ్రీను, చిన్న, బాలాజీనాయక్, లింగన్ననాయక్, శ్రీనునాయక్, నర్సయ్య, వీరయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు పేటలో పొంగులేటి పర్యటన: జారె



అశ్వారావుపేట రూరల్, జూలై 21 (ప్రభాతవార్త):
మాజీ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నేడు అశ్వారావుపేటలో పర్యటించనున్నట్లు నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రం అశ్వారావుపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం స్థానిక శ్రీ సత్యసాయి కల్యాణ మండపం ఆవరణలో జరిగే కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. వారిని పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానిస్తున్నట్లు జారె తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐదు మండలాల శ్రీనన్న అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జూపల్లి రమేష్, నంద్యు రమేష్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

మహబూబాబాద్, జూలై21, (ప్రభాతవార్త)
పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మహబూబాబాద్ జీవితబీమా సంస్థ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఎల్.ఐ.సి సెంట్రల్ కార్యాలయం ముంబాయి ఆదేశాల మేరకు ప్లాంట్ ఏ లైఫ్ పేరుతో మున్సిపాలిటి పరిధిలోని స్థానిక ఎల్.ఐ.సి కార్యాలయం ముందు, రోడ్డుకు ఇరువైపుల కార్యాలయ సిబ్బంది, ఏజెంట్లతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్.బి.ఎం కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సెంట్రల్ కార్యాలయం ఆదేశాల మేరకు మొత్తం 8వేల మొక్కలను నాటనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా 21న 200పైగా మొక్కలు నాటామన్నారు. ప్రతి ఒక్కరు నాటిన ప్రతి మొక్కను ఒక్కొక్కరు 5మొక్కల చొప్పున నాటి వాటిని కష్టంతో కాకుండా ఇష్టంతో సంరక్షించాలని సిబ్బందికి, ఏజెంట్లకు సూచించారు. అదేవిధంగా చెట్లు మానవాళికి ఎంతగానో దోహదపడుతాయన్నారు. కృత్రిమ గాలి కంటే సహజసిద్దమైన చెట్ల నుండి వచ్చే గాలి ఆరోగ్యానికి చాలా మంచిదన్నారు. ఒక్క యాపచెట్టు గాలి వంద కూలర్లతో సమానమని అన్నారు. వాటి ద్వారా ఆక్సిజన్, గాలి, నీడ, వర్షాలు రావడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఉద్యోగులు రవికుమార్, పరమేశ్వర్, లాల్‌సింగ్, హన్మంతుబాబు, ఉషారాణి, యాకుబ్‌అలీ, ఆనంద్, మంగ్య, శంకర్, రామలింగం, బాలకిషన్ ఏజెంట్లు బెల్లంకొండ శ్రీనివాస్, వై.శ్రీరాములు, కొయ్యాద రామయ్య, సిబ్బంది సమ్మయ్య, దస్తగిరి, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ ఇంద్రధనస్సును పూర్తిచేయాలి

మహబూబాబాద్, జూలై21, (ప్రభాతవార్త)
మిషన్ ఇంద్రధనస్సును పక్కా ప్రణాళికతో పూర్తిచేయాలని జిల్లా వైద్యాధికారి హరీష్‌రాజ్ అన్నారు. శుక్రవారం డబ్ల్యూ.హెచ్.ఓ కన్సల్టెంట్ డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ.. మిషన్ ఇంద్రధనస్సు రెండేళ్లలోపు తప్పిపోయిన, వదిలేసిన పిల్లలను, గర్భిణీలను గుర్తించి వారికి వాక్సినేషన్ చేయాలన్నారు. జిల్లాలో వందశాతం వ్యాక్సినేషన్ పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజ్‌కుమార్, అంబరీష, కవిరాజు, డిపియం రుక్ముద్దిన్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో మెట్ట పంటలకు తీవ్ర నష్టం

**-పత్తి,పెసర, నువ్వు పంటలకు దెబ్బ**

కారేపల్లి, జూలై 21, ప్రభాతవార్త

ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో సింగరేణి మండలంలో రైతులు సాగుచేసిన మెట్టపంటలకు తీ వ్ర నష్టం వాటిల్లింది ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో భారీగా పత్తి, పెసర, నువ్వు చేలల్లో కలుపుమొక్కలు పెరిగి పంట ఎదుగుదల లేకుండా నిలిచిపోయింది. దీనికి తోడు వేసిన పంటలు సైతం వరద తీవ్రతకు కొట్టుకుని పోయాయి. సింగరేణి మండలంలో ఈ వ్యవసాయ సీజన్‌లో పత్తి 12వేలు, పెసర 3వేలు, నువ్వు 1500 ఎకరాల్లో సాగుచేసినట్లుగా వ్యవసాయశాఖ సిబ్బంది తెలుపుతున్నారు. కొన్ని చేలల్లో వర్షపు నీరు నిలిచి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో సింగరేణి మండలంలో పత్తి సాగు చేసిన రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. గత ఏడాది మిర్చి పంట సాగుచేసి వేలాది



రూపాయలు పెట్టుబడులు పెట్టిన రైతులు దిగుబడులు రాక పెట్టిన పెట్టుబడులు రాక ఆర్థికంగా తీవ్ర నష్టాల పాలయ్యారు. కాగా ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో మండలంలో అనేక ప్రాంతాలలో రైతులు మిర్చి పంట సాగు విస్తీర్ణం తగ్గించి పత్తిమొక్కజోన్న పంటలపై దృష్టి సారించారు. అయితే ఇటీవల గత 15 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పత్తి పంట నీట మునగటంతో పాటు చేలు ఏపుగా కలుపు పెరిగి ఎదుగుదల నిలిచిపోయింది. మండలంలోని పేరుపల్లితోపాటు పలు ప్రాంతాలలో ముందుగా పత్తి సాగుచేసిన రైతులకు నల్లి వైరస్ సోకి చేలు ఎదుగుదల లేక నష్టపోయిన సంగతి విదితమే. వైరస్‌కు తోడు భారీ వర్షాలు పత్తి రైతులను కోలుకోలేకుండా చేసాయి. దీనికి తోడు పలువురు రైతులు ముందుగా మిర్చి సాగు చేయాలనే క్రమంలో మిర్చి నారుమళ్ల కూడా వర్షాలకు కుళ్లిపోయి భారీగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడుగా మండలంలోని అనేక చెరువులు కుంటలు పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరుకుని అలుగులు పడ్డాయి. అయితే వరినారు పోసుకునే అవకాశం కూడా లేక పోవడంతో ప్రస్తుతం రైతులు వరి విత్తనాలను మొక్కకట్టి వరినారు పోసేందుకు సంసి ద్దులయ్యారు. వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు వీలైనంత త్వరగా నష్టపరిహారం చెల్లించాలని రాజకీయ పార్టీలు అభిప్రాయపడుతున్నాయి.

# ప్రజలకు ఇబ్బంది కలగరాదని రంగంలోకి దిగిన సర్పంచ్ భర్త

**సమ్మెలో పంచాయతీ కార్మికులు..**

కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 21

ఒకవైపు వర్షాలు కురవడంతోపాటు మరోవైపు గత 16 రోజులుగా గ్రామ పంచాయతీ వర్కర్లు సమ్మెచేయడంతో పంచాయతీలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగవద్దనే ఉద్దేశ్యంతో బాగ్యనగర తండా సర్పంచ ఇస్లావత్ సుజాత భర్త బన్సీలాల్ తానే స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ గ్రామంలో చెత్త సేకరించి డంపింగ యార్డుకు తరలిస్తున్నారు పంచాయతీ వర్కర్ల సమ్మెతో గ్రామ పంచాయతీలో పారిశుధ్య పనులు



నిలిచిపోయాయి. దీంతో వీదుల్లో ఎక్కడ చెత్త అక్కడే ఉండిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని బన్సీలాల్ గుర్తించి ఎక్కడ సమస్య తలెత్తకుండా అన్నీ తానే అయి ట్రాక్టర్ నడుపుతూ చెత్తను సేకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత మాట్లాడుతూ సీజనల వ్యాదులు ప్రబలకుండా పంచాయతీలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. తాత్కాలికంగా మురికినీరు తొలగించటంతోపాటు చెత్తచెదారాన్ని తీసివేస్తున్నట్లు చెప్పారు. పంచాయతీ సిబ్బంది సమ్మెతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు కొన్ని అంతర రహదారులలో వరద నీరు నిల్వ ఉండకుండా కాలువలు తీసి దిగువ ప్రాంతాలకు పంపిస్తున్నట్లు చెప్పారు.

### రూ.30కోట్ల అభివృద్ధిని చైర్మన్ అడ్డుకుంటున్నారని

# మున్సిపల్ కౌన్సిలర్ల ఆందోళన

వైరా,జూలై21,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీలో ఎస్‌డిఎఫ్ నిధుల క్రింద మంజూరైన రూ.30కోట్ల అభివృద్ధి పనులను వైరా మున్సిపాల్ చైర్మన్ జైపాల్ సమావేశం నిర్వహించకుండా అడ్డుకుంటున్నారని అధికార బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు శుక్రవారం వైరా మున్సిపాలిటీ కార్యాలయం ముందు బైఠాయించి ప్లేకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ వైరా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఎస్‌డిఎఫ్ నిధుల ద్వారా రూ.30కోట్లను కేటాయించారు. ఆ నిధులకు సంబంధించి సంబంధిత కాంట్రాక్టర్లను టెండర్లను కూడా పిలవడం జరిగింది. కాని మున్సిపాల్ సాధారణ సమావేశం మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ నిర్వహించకుండా కాలయాపన చేసూనత నెలలు గడుపుతున్నారని అధికార పార్టీ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీ వర్సెస్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల మధ్య జరుగుతున్న పోరులో అభివృద్ధిని మరిచిపోతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అసలు సాధారణ సమావేశం ఎందుకు నిర్వహించడం లేదని, మూడు నెలలలోపు సమావేశం పెట్టాల్సి ఉన్నప్పటికీ చైర్మన్ జైపాల్ ఎందుకు అడ్డుకుంటున్నారని అసలు అభివృద్ధిపై ఎందుకు నిర్లక్ష్యంగా ప్రవర్తిసూనత నిధులను సద్వినియోగం చేసుకోకుండా జైపాల్ అడ్డుకుంటున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా పెద్ద ఎత్తున నిధులు



కేటాయిస్తుంటే వైరా మున్సిపాలిటీలో వచ్చిన నిధులను సద్వినియోగం చేయకుండా రాజకీయ కక్షతో కాలయాపన చేస్తున్నారని వారు ధ్వజమెత్తారు. కౌన్సిలర్లు ఆందోళన చేస్తున్నారనే విషయం తెలుసుకున్న వైరా మున్సిపాల్ కమీషనర్ పితాని వెంకటేశ్వర్లు కౌన్సిలర్ల ఆందోళన వద్దకు వెళ్లి వారు చెప్పిన సమస్యలను విని ఈ నెల24 తర్వాత మున్సిపాలిటీ సాధారణ సమావేశం నిర్వహిస్తానని కౌన్సిలర్లకు చెప్పి ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ కేవలం కావాలనే రూ.30కోట్ల నిధులతో పనులు జరగకుండా చైర్మన్ అడ్డుకట్ట వేస్తున్నారని, ఇప్పటికే ఎన్నో అంతర్గత రోడ్ల సక్రమంగా లేక వాహనదారులు, బాటసారులు పోవడానికి ఇబ్బంది పడుతుంటే అలాంటి రోడ్లను నిర్మాణం చేపట్టడంతో పాటు డ్రైన్లు ఏర్పాటు చేసుకోవడం, సుందరీకరణ కోసం నిధులను మంజూరు చేసినత ఎక్కడైనా ఎవరైనా అభివృద్ధిని అడ్డుకుంటారా అని వారు ప్రశ్నించారు. ఈ ఆందోళనలో మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ దారెల్లి కోటయ్య, మాదినేని సునీత ప్రసాద్, మరికంటి డేడికుమారి, కర్నాటి నందిని, ఏదునూరి పద్మజ, లగడపాటి లక్ష్మీరాజ్యం, సూర్యదేవర వింద్యారాణి, చల్లగుండ్ల నాగేశ్వరరావు, ఇమ్మడి రామారావు, తడికమళ్ల నాగేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు బీబాసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.




## పంచాయతీ సిబ్బంది బిక్షాటన



కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 21

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 16 రోజులుగా కొనసాగుతున్న గ్రామ పంచాయతీ సిబ్బంది సమ్మె శుక్రవారం కారేపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్మికులు ప్రదర్శన నిర్వహించి భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టారు వానను సైతం లెక్కచేయకుండా ప్రదాన రహదారి మార్గంలో జోలె పట్టి బిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేసారు. కార్మికులు సమ్మెకు ప్రజాపంథా మండల సహాయ కార్యదర్శి ఎన్‌వి రాకేష్, సిపిఎం మండల కార్యదర్శి నరేంద్ర,ఎన్‌డి మండల కార్యదర్శి వై ప్రకాష్ వారికి మద్దతు తెలిపారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గ్రామ పంచాయతీకార్మికులు చాలీచాలని జీతాలతో తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మా బ్రతుకులు మారతాయని వేతనాలు పెరుగుతాయని ఉద్యోగ భద్రత కలుగుతుందని ఎన్నో ఆశలతో జీవిస్తున్న కార్మికులకు నేటి ప్రభుత్వ విదానాలతో ఆశలు అడియాసలుగా మారాయన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు బతుకులు మారలేదని విచారం వ్యక్తం చేసారు. ప్రభుత్వం తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక జెఏసిని చర్చలకు పిలిచి వారి సమస్యలను పరిష్కరించేలా చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మిక సంఘం నాయకులు హుస్సేన్, గౌతమ్, కోటి తదితరులు పాల్గొన్నారు

## వృధాగా పోతున్న వరద నీరు

**-ఇరిగేషన్ శాఖ నిర్లక్ష్యానికి మచ్చు తునక**

కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 21



సింగరేణి మండలం గాంధీనగ రంలో గల భూపతిరాయుని చెరువు అలుగు తూముకు మరమ్మత్తులు లేకపోవడంతో చెరువుకు వర్షాలకు వచ్చిన వరద నీరు వృధాగా పోతుంది. దీంతో ఆయకట్టు రైతులు గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేయడానికి సమాయత్తం అవుతున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... సింగరేణి మండలం గాంధీనగర్ పంచాయతీ పరిదిలోని భూపతిరాయుని చెరువు అలుగు తూము గత రెండు సంవత్సరాల నుండి ఐరన్ షట్టర్ తుప్పు పట్టి పాడైపోవడంతో నీరు వృధాగా వాగులోకి వెళ్తుంది. గత సంవత్సరం నుండి అధికారులు రైతులు పలు మార్లు విన్నవించుకున్నప్పటికీ మరమ్మత్తుల విషయం పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుంది. దీంతో ఆయకట్టు రైతుల చివరి భూములకు ప్రతి సంవత్సరం నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.ప్రస్తుత వ్యవసాయసీజన్ ప్రారంభమై చెరువులోకి నీరు వస్తున్నా ఈ సంవత్సరం కూడా నీరు వృధాగా పోయే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఇరిగేషన్ శాఖ మరమ్మత్తులు చేపట్టాలని ఆయకట్టు రైతులు ఈసాల నాగేశ్వరరావు, కోడెం సత్యం, శనక వెంకన్న, కోలా శేఖర్, గోవర్ధనగిరి దశరథ తదితరులు కోరుతున్నారు.

# వేంసూరు మండలానికి చేరిన బేతుపల్లి చెరువు నీరు

## రైతుల్లో వెల్లివిరిసిన ఆనందోత్సవాలు



**సత్తుపల్లి, జూలై 21, ప్రభాతవార్త:** కరువు కాటకాలకు నిలయమైన వేంసూరు మండల రైతాంగానికి బేతుపల్లి చెరువు నీరు ఎన్టీఆర్ వరద కాలువ ద్వారా మండలంలోని చెరువులకు చేరడంతో ఆ ప్రాంతంలోని రైతుల్లో ఆనందోత్సవాలు వెల్లివిరిశాయి. గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు బేతుపల్లి చెరువు 16 అడుగుల పూర్తి స్థాయినీటి మట్టంతో నిండిపోగా, గురువారం నీటిని దిగువ ప్రాంతంలోని చెరువులకు ప్రజా ప్రతినిధులు, ఇంజనీరింగ్ అధికారులు నీటిని విడుదల చేసిన విషయం విధితమే. ఈ నీరు వేంసూరు మండలంలోని 48 చెరువులకు చేరుకోగా, చెరువుల కింద 6 వేల ఎకరాల ఆయకట్టుకు ఈ నీటి ద్వారా రైతులు పంటలు సాగు చేయనున్నారు. అలాగే సత్తుపల్లి మండలంలో ఈ వరద కాలువ 6 చెరువులకు నీరు చేయడంతో ఈ చెరువుల కింద రెండు వేల ఎకరాలు సాగు చేయడానికి రైతులు ఉపయోగపడనుంది. శుక్రవారం వేంసూరు మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్నటువంటి చెరువులకు నీరు చేరడంతో ఈ నీటిని ఎంపిపి పగుట్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఐబి ఇంజనీర్ రవికాంత్, ఎంపిడిఓ రమేష్ , మండల పంచాయతీ అధికారి రంజిత్ కుమార్, సర్పంచ్ ఎండి. ఫైజుద్దీన్, లింగపాలెం ఉప సర్పంచ్ ఎర్రా రమేష్, రైతు నాయకులు బొంతు భాస్కర్‌రావులకు వరద కాలువలకు వచ్చే నీటిని పరిశీలించారు.

సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదేశాల మేరకు ఎన్టీఆర్ కాలువ ద్వారా వచ్చే నీటిని అన్ని చెరువులకు మళ్లించే విధంగా చర్యలు తసుకుంటున్నట్లు ఎంపిపి పగుట్ల వెంకటేశ్వరరావు తెలిపారు.

# ఘనంగా ఏఐసీసీ అధ్యక్షుడు జన్మదిన వేడుకలు





## పోటాపోటీగా వేడుకలు చేసిన కాంగ్రెస్ నేతలు

**సత్తుపల్లి, జూలై 21, ప్రభాతవార్త:** అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలను నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎవరికి వారే పోటా పోటీగా నిర్వహించారు. మాజీ ఎంపి, టీపీసీసీ ఎన్నికల ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులు కొండూరు సుధాకర్ ఆధ్వర్యంలో ఆయన క్యాంపు కార్యాలయంలో మాజీ డీసీసీబి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి గణేష్, గొరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, కౌన్సిలర్లు మందపాటి జ్యోతి, దూదిపాల రాంబాబు, ఆ పార్టీ నాయకులు ఉడతనేని అప్పారావు, ఎం. పూర్ణ చంద్రారెడ్డి, టెక్స్‌మో కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

మానవతారాయ్ క్యాంపు కార్యాలయంలో : ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలను టిపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటూరి మానవతారాయ్ ఆధ్వర్యంలో శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఆయనతో పాటు ఐఎన్‌టియూసీ సెంట్రల్ కౌన్సిల్ సెక్రటరీ రావి నాగేశ్వరరావు, ఆ పార్టీ నాయకులు ఐ. కృష్ణ, ఫజల్ రెహమాన్ బాబా, ఏడుకొండలు, బోయిన ప్రసాద్ యాదవ్, చర్చి పాస్టర్లు వల్ల సుధాకర్‌బాబు, రవీందర్, నాగేశ్వరరావు, కొమ్మేపల్లి రహీమ్, యూసఫ్ పఠాన్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ మట్టా ఆధ్వర్యంలో : ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలను కాంగ్రెస్ జిల్లా నాయకులు డా. మట్టా దయానంద్, డాక్టర్ రాఘమయిల ఆధ్వర్యంలో ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘ పెద్దలు అలువాల కరుణాకర్, ముస్లీం మత పెద్దలు, జాబీర్‌ఖాన్ ఆలీఫ్‌ల ఆధ్వర్యంలో సర్వమత ప్రార్ధనలతో మత పెద్దలు ఖర్గేను ఆశీర్వదించారు.


## నేడు పొంగులేటి పర్యటనను జయప్రదం చేయండి

**సత్తుపల్లి, జూలై 21, ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లికి టీపీసీసీ ఎన్నికల ప్రచార కో-కన్వీనర్, కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సభ్యుడిగా మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియమితులైన సందర్భంగా తొలిసారిగా శనివారం వస్తున్న సందర్భంగా కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఆయన పర్యటనను జయప్రదం చేయాలని కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్, మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, గొరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డిలు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో పాటు టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్‌లు వస్తున్న ఈ పర్యటనకు పట్టణంలోని వెంగళరావు నగర్ నుండి వీరికి స్వాగతం పలుకుతూ భారీ మోటార్ సైకిళ్ల ర్యాలీగా బయలుదేరి పట్టణ ప్రధాన వీధులు గుండా సిద్దారం రోడ్డులోని లక్ష్మీ ప్రసన్న హాలులో జరిగే బహిరంగ సభ వేదిక వద్దకు ఈ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ బహిరంగ సభకు కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరవ్వాలని పిలుపునిచ్చారు.


## సంక్షేమ పథకాలు ఇంటింటికీ వివరిస్తున్న బీఆర్ఎస్ నేతలు



**సత్తుపల్లి, జూలై 21, ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్నటువంటి పలు సంక్షేమ పథకాల వివరాలను 18వ వార్డులో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజుల ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికి వెళ్లి వివరించారు. రైతు బంధు, రైతు భీమా, ఉచిత విద్యుత్, కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, ఒంటరిమహిళలకు వృద్ధాప్య పింఛన్లు ప్రజలకు ఉపయోగపడే ప్రవేశ పెట్టారని వారు వివరించారు. వీరితో అమరవరపు కృష్ణారావు, ఎం. శ్రీనివాస్, ఆ వార్డు ప్రజలు నిమ్మగడ్డ శ్రీను, కె. నాగరాజు, ఎ. రామకృష్ణ,జి. మంగ, బి. లక్ష్మీ, ఉపేంద్ర, కృష్ణ, ఎండి. ఫయాజ్, శ్రావణ్ కుమార్, రంగారావు తదితరులున్నారు.




## మణిపూర్ బాధ్యులను కఠినంగా శిక్షించాలి



**తల్లాడ, జూలై 21, ప్రభాతవార్త** మణిపూర్ బాధ్యులను కఠినంగా శిక్షించాలని లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్రంలో కుకి గిరిజన తెగకు చెందిన ఇద్దరు మహిళలను గిరిజనేతర వర్గాలకు చెందిన నేతలు బట్టలు తీసి ఊరేగింపుగా తీసుకువచ్చి మానభంగం చేయటం యావత్ భారత మహిళా లోకానికే తీరని మచ్చ అని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గిరిజన రాష్ట్రపతి ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోడి చొరవ తీసుకుని బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆయన పేర్కొన్నారు.

## డాక్టర్ మట్టా పరామర్శ



**తల్లాడ, జూలై 21, ప్రభాతవార్త** మండల కేంద్రమైన తల్లాడకు చెందిన అందలం విశ్వనాథం శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విశ్వనాధం పార్థీవదేహాన్ని సందర్శించి, ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల నాయకులు దుంగల నాగిరెడ్డి, దుండేటి వీరారెడ్డి, దగ్గుల నాగిరెడ్డి, వేమిశెట్టి నాగన్న, ఇమ్మనేని ప్రసాద్‌రావు, దొడ్డా శ్రీనివాసరావు, జోసఫ్, వేమిశెట్టి నాగన్న, వడ్డే రామారావు, పుల్లయ్య, నాగుల్‌మీరా, సెల్వరాజ్, చింతల నరేష్, అప్పలరాజు, చల్లా వెంకన్న, చల్లా కృష్ణయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం



**కల్లూరు, జూలై 21, ప్రభాతవార్త** డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కల్లూరు అంబేద్కర్ నగర్ పరిసర ప్రాంతాల్లో ఎంపిడిఓ రవికుమార్, డాక్టర్ నవ్యకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రబలుతున్న వ్యాధులపై ప్రతి ఒక్కరు కూడా అవగాహన కలిగి, పరిశుభ్రత పాటించాలని, దోమలు ఉత్పత్తి అవ్వకుండా నిల్వ ఉన్న నీటిని తొలగించుకోవాలని సూచించారు.

## నష్టం జరిగితే వెంటనే సమాచారం అందించండి

**కల్లూరు, జూలై 21, ప్రభాతవార్త** కల్లూరు మండలంలో గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పొంగుతున్న చెరువులు, వాగులు, అలుగుల వద్దకు ప్రజలు వెళ్ళవద్దని కల్లూరు తహశీల్దార్ బాబ్జి ప్రసాద్ తెలిపారు. ప్రజలు, మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళవద్దని, భారీ వర్షాల కారణంగా చెట్లు కూలటం, గోడలు కూలటం, వరదల వలన నష్టం జరిగితే వెంటనే సమాచారం అందజేయాలని తెలిపారు. 9701346956 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## వైరా లయన్స్‌క్లబ్‌కు అవార్డుల పంట



*వైరా,జులై21,ప్రభాతవార్త:*
వైరా లయన్స్‌క్లబ్ 2022-23 సంవత్సర కాలంలో చేసిన సేవా కార్యక్రమాలకు మంచి గుర్తింపు లభించింది. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు సభ్యులందరూ సహకరించి మారుమూల ప్రాంతాలకు లయన్స్ సేవలు విస్తరింపజేయాలని, ఇప్పటికే ఎన్నో పర్మినెంట్ ప్రాజెక్టులు చేయడం జరిగిందని, ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని లయన్ ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తెలిపారు. శుక్రవారం ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు పెనుగొండ ఉపేందర్ అధ్యక్షతన జరిగిన అవార్డుల అభినందన కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్నేషనల్ అవార్డులు పొందిన వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 నంబూరి మధుసూదన్‌రావును, జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబును, బెస్ట్ జోన్ చైర్మన్ అవార్డు పొందిన లగడపాటి ప్రభాకర్‌రావు, చింతోజు నాగేశ్వరరావును క్లబ్ సభ్యులందరూ అభినందించారు. వైరా లయన్స్‌క్లబ్ సేవలకు గాను 15 అవార్డులు అందుకోవడం శుభపరిణామమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్బూరి రమేష్, చింతలపూడి వెంకటేశ్వరరావు, పెరుమాళ్ళ కృష్ణమూరినత, వనమా విశ్వేశ్వరరావు, నూకల ప్రసాద్, నూకల వాసు, వజినేపల్లి చక్రవర్తి, మిట్టపల్లి సత్యంబాబు, ఏపూరి రాజరావు, గద్దె నీరజ, డాక్టర్ మహేష్‌రెడ్డి, కొల్లా రాంబాబు, చింతోజు సీత, అనుమాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు



*వైరా,జులై21,ప్రభాతవార్త:*
వైరాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసిసి జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ కారేనగ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో టిపిసిసి సభ్యులు ధారావత్ రామ్మూర్తినాయక్, కట్ల రంగారావు పాల్గొని కేక్ కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, ఇందిరమ్మ రాజనయంతో బంగారు తెలంగాణ కల సాధ్యమవుతుందని, కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజలందరికీ వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొక్కా శేఖర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కట్ల సంతోష్, కట్ల నాగరాజు, రేచర్ల నాగేశ్వరరావు, పొదిలి హరినాథ్, దేవరపల్లి వేణు, పసుపులేటి హనుమంతరావు, దొడ్డా పుల్లయ్య, రేచర్ల విశ్వనాథం, పమ్మి అశోక్, నంద్రు గోపి, ఇండ్ల శ్రీను, మోషన్, రాయి హుస్సేన్, వెంపటి రంగారావు, గుడిమళ్ళ రత్తయ్య, రాజేష్‌నాయక్, బండ్ల క్రిష్ణ, కట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మేకల మల్లిబాబు యాదవ్‌ని పరామర్శించిన పొంగులేటి



*కామేపల్లి, జూలై 21 ప్రభాతవార్త:*
తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఖమ్మం దానవాయిగూడెం సబ్ జైల్‌లో ఉన్న డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్‌తో పాటు పండితాపురం గ్రామస్తులను శుక్రవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇన్‌చార్జి తంబూరు దయాకర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరు బ్రహ్మయ్య, బేబీ స్వర్ణకుమారి, గుమ్మ రోశయ్య, కాస్ మల్లేశం, కృష్ణగౌడ్, కోరుని శేఖర్, తొండలు ముత్తయ్య, చల్ల వెంకన్న, తిరుమలకొండ బాబు, రాయల శంకర్, తురక బిక్షం, బండి పాపులు, రవి, గుండ్ల చిరంజీవి, గుండ్ల రవి, బొమ్మగాని పిచ్చయ్య, దొడ్డ నాగేశ్వరరావు, మొగిలి శ్రీను, నాగరాజు, చింటు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు ప్రజలకు రక్షణ కల్పించాలి: మాధవరెడ్డి



*తిరుమలాయపాలెం, జూలై 21, ప్రభాతవార్త :*
మండల పరిధిలోని దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన బోడపట్ల సతీష్ ఇంటిపై కొందరు దుండగులు ఉద్దేశ్యపూర్వకంగా ఇటీవల దాడి చేసి కారు అద్దాలను, ఇంట్లో ఉన్న సామన్లను ధ్వంసం చేసి కంప్యూటర్ హార్డ్ డిస్క్‌లను ఎత్తుకెళ్లిన సంఘటన తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు రామసహాయం మాధవిరెడ్డి సతీష్ ఇంటికివచ్చి సతీష్‌ని దాడి వివరాలు తెలుసుకున్నారు. సతీషన ఇంటిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఐతో ఫోన్‌లో మాట్లాడారు. దాడి జరిగిన వారం రోజులుఅవుతున్న పోలీసులు ఏమాత్రం పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని ప్రశ్న వేశారు. అనంతరం హైదర్ సాయిపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భూక్యా వెంకన్న తల్లి సాలి ఇటీవల మృతి చెందగా భూక్యా వెంకన్న కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌సీసీఎల్ ఉపాధ్యక్షులు నీరుడు లాజరన్, కూసుమంచి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బండారుపల్లి శ్రీనివాసరావు, కూసుమంచి మండల ఎస్సీ సెల్ నాయకుడు ఉల్లోజు తిరుమలేష్, యువజన కాంగ్రెస్ నాయకుడు ఎల్లావుల రవి, ఖాదర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## జిపి కార్మికులకు రాయల రూ.10వేలు ఆర్థిక సహాయం



*నేలకొండపల్లి, జూలై 21 ప్రభాతవార్త:*
తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని గత 15రోజులుగా నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు నిరసన సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల కోసం టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు రూ.10వేలు నగదు ఆర్థిక సహాయంను పంపారు. ఈ ఆర్థిక సహాయం నగదును జిల్లా కాంగ్రెస్‌ఎస్సీ సెల్ అధ్యక్షుడు, స్థానిక ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఎంపిటిసి మెంబర్-2 దోసపాటి కల్పన, మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ ద్వారా శుక్రవారం గ్రామ పంచాయతీ కార్మికులకు అందచేసారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మామిడి సుభద్ర, కందుల గురునాథం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై జి.స్రవంతి సత్తపల్లికి బదిలీ

*నేలకొండపల్లి, జూలై 21 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి ఎస్సై జి.స్రవంతి సత్తుపల్లి పోలీసు స్టేషన్ ఎస్సైగా బదిలీ అయ్యారు. ఖమ్మం కమీషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై బొల్లగాని సతీష్ ఇక్కడి పోలీస్ స్టేసన్‌కు ఎస్సైగా బదిలీ చేసారు. ఈ మేరకు శుక్రవారం పోలీస్ ఐజి ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు.

## వెంకటేశ్వర్లు ఆశయాల సాధన కోసం ఉద్యమించాలి



*నేలకొండపల్లి, జూలై 21 ప్రభాతవార్త:*
పివైఎల్ నాయకుడు బి.వెంకటేశ్వర్లు ఆశయాల సాధన కోసం ఉద్యమించాలని ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి సివై పుల్లయ్య పిలుపు నిచ్చారు. ప్రజాపంథా ఆధ్వర్యంలో బి.వెంకటేశ్వర్లు 20వ వర్ధంతి వేడుకలను శుక్రవారం అనాసాగరం, సదాశివపురం గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రదర్శన జరిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, మండల కమిటీ అధ్యక్షుడు చిర్ర భిక్షం, మండల నాయకులు దామాల రామదాసు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై అఘాయిత్యానికి పాల్పడిన వారిని ఉరితీయాలి

*వైరా,జులై21,ప్రభాతవార్త:*
మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసి మహిళలపై జరిగిన దారుణ అఘాయిత్యాన్ని, లైంగిక దాడికి పాల్పడిన వారిని వెంటనే ఉరితీయాలని, మణిపూర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని జిల్లా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ యామాల గోపాలరావు అన్నారు. శుక్రవారం మాట్లాడుతూ మణిపూర్‌లో జరుగుతున్న ఘటన పట్ల దేశవ్యాప్తంగా మానవ సంస్కృతి మంటగొలిపే విధంగా మహిళల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడిన వారిని తక్షణమే ఉరితీయాలని, ఆ రాష్ట్ర ప్రభుత్వ పోలీస్ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తుందని , అక్కడి పోలీస్ కమీషనర్‌ను సస్పెండ్ చేసి మానవహక్కులను కాపాడి న్యాయం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గారపాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన పొంగులేటి వర్గీయులు

*వైరా,జులై21,ప్రభాతవార్త:*
మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇటీవల బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం ఖమ్మంలో జరిగిన బహిరంగ సభలో ఆయన వర్గీయులు ముఖ్యులు రాహుల్‌గాంధి సమక్షంలో పార్టీలోకి చేరగా వైరా నియోజకవర్గంలోని పొంగులేటి అనుచరులు శుక్రవారం వైరాలో వాసవి కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన పార్టీల చేరిక కార్యక్రమంలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాలోతు రాందాస్‌నాయక్, బొర్రా రాజశేఖర్, బానోతు విజయబాయి, సూతకాని జైపాల్ సమక్షంలో పొంగులేటి అనుచరులు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జెండా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ప్రతిఒక్కరూ



పనిచేయాలని, పార్టీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేసి అధికార బిఆర్ఎస్ పార్టీని గద్దె దింపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వరదలను సమర్థవంతంగా ఎదుర్కోవాలి

-వరద పూర్తిగా తగ్గే వరకు అధికారులెవరూ విశ్రమించొద్దు, కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలి
-లోతట్టు బాధితులను పునరావాస కేంద్రాలకు తక్షణమే తరలించాలి
-పునరావాస కేంద్రాల్లో భోజనం, వైద్యం, త్రాగునీరు, వసతి ఏర్పాటు చేయాలి
-అధికారులు, సిబ్బంది గతం కంటే ఇంకా అప్రమత్తంగా ఉండాలి
-ప్రాణనష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు సమన్వయం చేయాలి
-జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

భద్రాచలం ప్రభాతవార్త:

గోదావరి వరదల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి పరిస్థితులనైనా సమర్థవంతంగా ఎదుర్కునేందుకు అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సూచించారు. గోదావరి వరదల నేపథ్యంలో మంత్రి శుక్రవారం భద్రాచలం బ్రిడ్జి వద్ద వరద ఉధృతి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోదావరి వరద ముంపు ప్రాంతాల బాధితులను తక్షణమే గుర్తించి ముందస్తుగా వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని చెప్పారు. వరద ఉధృతిని బట్టి లోతట్టు ప్రాంతాల ప్రజలు ముంపుకు గురికాకుండా పునరావాస కేంద్రాలకు వెళ్లాలని, అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలు వల్ల గోదావరి ఉధృతితో పాటు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని, ప్రజలు రాకపోకాలు చేయకుండా నియంత్రణ చేయాలని చెప్పారు. లోతట్టు రహదారుల వద్ద బ్యారికేడ్లు ఏర్పాటు చేసి, ప్రమాద హెచ్చరికలు బోర్డ్స్ చేయాలని చెప్పారు. రానున్న రెండు నెలల ఇదే పరిస్థితిని కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. గోదావరి ప్రవాహక ప్రాంతాల్లో ప్రజలు ఎవరు సంచరించకుండా చర్యలు చేపట్టాలని, అత్యవసరమైతేనే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటికి రావొద్దని ప్రజలకు తెలపాలని సూచించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో బయటకు రావడం ప్రమాదకరమని, ప్రజలు రాత్రి వేళల్లో బయటికి రాకుండా ఇళ్లలోనే ఉండాలని సూచించారు. అత్యవసర సేవలకు తప్పనిసరిగా ఎన్‌డిఆర్ఎఫ్ బృందాల సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. జిల్లాలోని పరిశ్రమల ఆధ్వర్యంలో ఉన్న రెస్క్యూ టీములను అందుబాటులో ఉంచాలని చెప్పారు. ప్రస్తుతానికి ఉధృతి తగ్గుముఖం పడుతున్నప్పటికి విశ్రాంతి తీసుకోవద్దని అధికారులు అన్ని సందర్భాల్లో సిద్ధంగా ఉండాలని చెప్పారు. ప్రస్తుతం అన్ని ప్రాజెక్ట్స్ నిండు కుండలా మారాయని, ఎక్కడ ఏ ప్రాజెక్ట్ నుండి నీరు విడుదల చేసిన అవి గోదావరిలోనే వచ్చి చేరుతాయని కాబట్టి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాణనష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు అధికారులు సమన్వయం చేసుకుంటూ ముందస్తు చర్యేలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారులు కృష్ణఆదిత్య, గౌతం పోట్రూ, జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఐజి చంద్రశేఖర్‌రెడ్డి, ఐటిడిఏ పీఓ ప్రతీక్ జైన్‌లకు మంత్రి పువ్వాడ సూచనలు చేశారు. అదనపు పునరావాస కేంద్రాలు సిద్ధంగా ఉంచాలని, ముంపుకు గురయ్యే ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. పునరావాస కేంద్రాల్లో వైద్య సేవలు అందించేందుకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని చెప్పారు. పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరాయంగా చేపట్టాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని, విద్యుత్ శాఖ ఎస్ఈని ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని 70 అడుగులు వరకు వరద వచ్చినా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం విద్యుత్ సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ప్రజలకు సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని, మంచినీటి పరీక్షలు చేయాలని మిషన్ భగీరథ ఈఈలను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో గత సంవత్సరం చేసిన విదంగా నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సేవలు అందించడానికి హెలికాప్టర్ ద్వారా తరలించేందుకు మొత్తం మూడు హెలిప్యాడ్‌లు సిద్ధం చేయాలని, అందుకు తగు ఏర్పాట్లు చేయాలన్నారు. వరద ముంపు తగ్గి పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు ఇక్కడే బసచేస్తానని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తానని, అధికారులు ఎవరికి కేటాయించిన విధుల్లో వారు నిమగ్నమై ఉండాలని చెప్పారు అంనతరం కరకట్ట వద్ద నీటి ఉధృతిని పరిశీలించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, వరదల పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు కృష్ణ ఆదిత్య, గౌతం పోట్రూ, జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఐజి చంద్ర శేఖర్‌రెడ్డి, ఎస్పి వినీత్, ఐటిడిఏ పీఓ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎస్పి పరితోష్ పంకజ్, అన్ని జిల్లాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా ఆయిల్‌ఫెడ్.. టర్నోవర్ రూ.500కోట్లు

గంటకు 400 టన్నుల క్రషింగ్ కోసం అధునాతన మిల్లులు
సాలీనా 2.64లక్షల ఎంటి ముడి పామాయిల్ ప్రాసెసింగ్
రికార్డు స్థాయిలో విజయ ఆయిల్స్ అమ్మకాలు
ప్రభాతవార్తతో చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి





అశ్వారావుపేట-ప్రభాతవార్త

అతి త్వరలో తెలంగాణా ఆయిల్‌ఫెడ్ నికర టర్నోవర్ రూ.500 కోట్లు దాటుతుందని చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రస్తుతం రూ.1400 కోట్ల వద్ద ఈ సూచీ ఉన్నప్పటికీ, రాబోయే కొద్ది సంవత్సరాల్లోనే రాష్ట్రవ్యాప్తంగా 70వేల ఎకరాల్లో పామాయిల్ తోటలను సాగుచేసేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో యుద్ధప్రాతిపదికన సన్నాహాలు జరుగుతున్నందున, సమాఖ్య ఆదాయ వృద్ధి రేటు గణనీయంగా నమోదవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మనవద్ద పామాయిల్ పండేందుకు అనుగుణమైన భూములున్న భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం, జోగులాంబగద్వాల్, నారాయణపేట, సిద్దిపేట, జనగాం, మహబూబాబాద్, యాదాద్రిభువనగిరి, ఈ 8 జిల్లాల పరిధిలో 107869 ఎకరాల పామాయిల్ ఇప్పటికే సాగులో ఉన్నదన్నారు. 25155 మంది రైతుకుటుంబాలు సంతోషంగా ఉత్పత్తిని సాగిస్తున్నాయని, ఇందులో అత్యధికంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో 53443 ఎకరాలున్నదన్నారు. అశ్వారావుపేటలో గంటకు 60 టన్నులు, అప్పారావుపేటలో 90 టన్నుల క్రషింగ్ సామర్థ్యంతో మిల్లులు పనిచేస్తున్నాయని, సంవత్సరానికి అంటే ప్రతీ ఏటా నవంబర్ మాసం నుంచి తదుపరి సంవత్సరం అక్టోబర్ మాసం వరకూ వర్గీకరించే ఆయిల్ ఇయర్‌లో అత్యధికంగా 2లక్షల64వేల టన్నులకు పైగా ముడిపామాయిల్‌ని గానుగ ఆడటం ద్వారా 51105 మెట్రిక్ టన్నుల క్రూడాయిల్‌ని సాధించి 19.32 శాతం సంతృప్తికరమైన ఆయిల్‌రికవరీ ని తెచ్చుకోగలిగామని కృష్ణారెడ్డి వివరించారు. ఏపటికాయేడు లేత తోటల్లోని ఉత్పత్తులు కూడా ఫ్యాక్టరీలకు తోడవుతున్నాయని, రైతులంతా ప్రత్యేక శ్రద్ధ చూపడంతో ఈ యంగర్‌గార్డెన్స్ నుంచి కూడా నాణ్యమైన దిగుబడులు అందుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. అలానే రాష్ట్ర వ్యాప్తంగా 8 జిల్లాల్లో 11 చోట్ల పామాయిల్ నర్సరీలను నిర్వహిస్తున్నామని, 70వేల ఎకరాల లక్ష్యాన్ని చేరుకోవాలంటే, 30లక్షల సీడ్‌లింగ్స్ కావాలని, ఇవి కూడా తయారవుతున్నాయన్నారు.

**అవసరాలకు అనుగుణంగా యాంత్రీకరణ :**

మొత్తం 8 జిల్లాల్లో పామాయిల్ సాగు విస్తీర్ణం ఇతోధికంగా పెరిగిపోతున్నందున, కొత్త తోటలనుంచి కూడా ముడిపామాయిల్ తోడవుతున్నందున, ఈ అవసరాలకనుగుణంగా ప్రాసెసింగ్ యూనిట్లను ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేసుకునేందుకు సర్వం సిద్ధంగా ఉన్నదని ఆయన వెల్లడించారు. మహబూబాబాద్‌లో గంటకు 60టన్నులు, ఖమ్మం జిల్లా కల్లూరుగూడెంలో 60టన్నులు, బీచుపల్లిలో 30టన్నులు, సిద్దిపేట నర్మెట్టలో 90 టన్నుల క్రషింగ్ కెపాసిటీతో అధునాతన మిల్లులు అతి త్వరలో చేతికి అందబోతు న్నాయ ని పేర్కొన్నారు. ఏటా 10లక్షల టన్నుల ముడి పామాయిల్‌ని గానుగ ఆడేందుకు అవసరమైన శక్తిసామర్థ్యాలను సొంతం చేసుకోబో తున్నామని ఈ క్రమంలోనే అశ్వారావుపేట ఫ్యాక్టరీలో 2.5మెగావాట్ల స్వయం విద్యుత్‌ని వినియోగించుకునేందుకు రూ.39కోట్లు ఖర్చు చేస్తున్నామని కంచర్ల అన్నారు.

**మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట :**

విజయ ఆయిల్స్ ఈరోజున ఉభయ తెలుగురాష్ట్రాల్లో నాణ్యతకు నమ్మకానికీ మారుపేరుగా ఉన్నదని, కేవలం ఈ ఒక్క వంటనూనెల రంగంలోనే సాలీనా రూ.500కోట్ల టర్నోవర్ నమోదవుతునతన్నారు. ఈ వ్యవస్థని మరింత పటిష్టపరచుకునేందుకు హైద్రాబాద్‌లోని శివరాంపల్లి లో అధునాతన ప్యాకింగ్ కేంద్రాన్ని కూడా ప్రారంభిస్తున్నామని, ప్రొఫెసర్‌జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి సహకారంతో వారిచ్చిన 4 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రతిష్టాత్మక యూనిట్ ప్రజలకు చేరువకాబోతున్నదని ప్రకటించారు. జంటనగరాల్లోని అన్ని రైతుబజార్లలో విజయ ఆయిల్స్ అమ్మకాలు విధిగా ఉండేలా చర్యలు చేపడుతున్నామని, నగరంలోని ఆర్‌టిసి ఎక్స్ రోడ్ లోని బస్‌భవన్‌కి ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో రాష్ట్ర నూనెగింజల సమాఖ్య ప్రధాన కార్యాలయ భవన నిర్మాణం జరుగబోతున్నదని, హైద్రాబాద్‌తో పాటుగా నిజామాబాద్, ఖమ్మం, కరీంనగర్ ప్రాంతాల్లో విజయ ఆయిల్స్ స్టాక్ పాయింట్లను భారీఎత్తున ఏర్పాటు చేశామన్నారు. అశ్వారావుపేట ఆయిల్‌ఫెడ్ డివిజినల్ మేనేజర్ ఆకుల బాలకృష్ణ నేతృత్వంలో అప్పారావుపేట మేనేజర్ కల్యాణ్‌తో పాటు సిబ్బంది అంతా విశేష సేవలందిస్తున్నారని ఆయన అభినందించారు.



## దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ వినీత్ జీ, కొత్తగూడెం ఓఎస్‌డీ సాయిమనోహార్, భద్రాచలం ఎఎస్పి పారితోష్ పంకజ్‌తో కలిసి దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ భవన సముదాయాన్ని ఆయన పరిశీలించారు. గోదావరి వరదల నేపథ్యంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సిఐ దోమల రమేష్ ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ అసిస్టెంట్ కమాండర్ రేవతి, పలువురు సిఆర్‌పిఎఫ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాల్లోని ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

-జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక అలా

భద్రాచలం ప్రభాతవార్త:



పునరావాస కేంద్రంలోని ముంపు కుటుంబాల ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు. శుక్రవారం ముంపుకు గురైన కొత్తకాలనీ ప్రజలను నన్నపనేని మోహన్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పునరావాస కేంద్రంలో ఏర్పాట్లును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నాణ్యమైన ఆహారం అందించాలని చెప్పారు. ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ పరిశుభ్రత పాటించాలని చెప్పారు. ఆరగ్యో క్యాంపులు నిర్వహిస్తూ ఆరోగ్య పరిరక్షణ పరీక్షుల నిర్వహించాలని చెప్పారు. సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని ఆదేశించారు. ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. వరద పూర్తిగా తగ్గి సాధారణ పరిస్థితి ఏర్పడే వరకు పనరావాస కేంద్రాల్లోనే ఉండాలని ప్రజలకు భరోసా కల్పించారు. అనంతరం దేవస్థానం పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణను పరిశీలించారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని డిపిఓకు సూచించారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణ బాగా చేస్తున్నారని డిపిఓను, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఓ రమాకాంత్, ఆర్డిఓ రత్నకళ్యాణి, భద్రాచలం మండల ప్రత్యేక అధికారి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.